# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

సంపుటి : 2 సంచిక : 220 శనివారం 17 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# టార్గెట్ 8

తెలంగాణ పార్లమెంటు ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలను సాధించిన కమలం పార్టీ అదే సంఖ్యను టార్గెట్ గా పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది.

-3లో

- పార్లమెంటు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ
- ఎనిమిది అసెంబ్లీ స్థానాలను సాధించిన కమలం పార్టీ అదే సంఖ్యను టార్గెట్ గా పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయం
- ఎనిమిది నుంచి తొమ్మిదిస్థానాలను గెలుచుకుని పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచుకోవాలని వ్యూహరచనలు
- గట్టి అభ్యర్థులను రంగంలోకి దించి ఎలాగైనా గెలుచుకునే దిశగా కమలం పార్టీ వ్యూహాలు
- ఆదివాసీలు, మాదిగ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జెండా ఎగరవేయాలన్న లక్ష్యంతో బీజేపీ

## నేపాల్‌లోనూ మన యూపీఐ సేవలు



- ఆ దేశ జాతీయ బ్యాంకుతో ఆర్బీఐ ఒప్పందం
- యూపీఐ - ఎన్ పీఐ లింకేజ్ ఏర్పాట్లు
- ప్రపంచవ్యాప్తంగా ఏడు దేశాల్లో యూపీఐ పేమెంట్స్

## ఢిల్లీ ఫ్యాక్టరీలో ఎగిసిపడ్డ మంటలు



- 11 మంది ఆహుతి..
- శివార్లలోని పెయింట్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం
- పక్కనే ఉన్న గోడౌన్లకు వ్యాపించిన మంటలు
- ఓ కానిస్టేబుల్ సహా నలుగురికి గాయాలు

## బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



- ఢిల్లీకి సూట్ కేసులు మోస్తున్న కాంగ్రెస్
- రాహుల్ గాంధీ కోసం బిల్డర్లను బెదిరిస్తున్నది
- కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి సూట్‌కేసులు మోస్తున్నారు: కిషన్‌రెడ్డి
- తెలంగాణ ఎన్నికలకు కర్ణాటక నుంచి సూట్‌కేసులు వస్తే ఇప్పుడు తెలంగాణ నుంచి ఢిల్లీకి సూట్‌కేసులు వెళుతున్నాయి
- "కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది కానీ అమలు చేయడం లేదు.
- జేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి సూట్‌కేసులు మోస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ కోసం కాంగ్రెస్ నేతలు బిల్డర్లను బెదిరిస్తున్నారన్నారు. తెలంగాణ ఎన్నికలకు కర్ణాటక నుంచి సూట్‌కేసులు వస్తే ఇప్పుడు తెలంగాణ నుంచి ఢిల్లీకి సూట్‌కేసులు వెళుతున్నాయని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన -మిగతా3లో



## కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్..

- గంట తర్వాత రిలీజ్ చేసిన ఆదాయపన్ను శాఖ
- రూ.210 కోట్ల పన్ను కట్టాలంటూ నోటీసుల జారీ
- రాజకీయ ప్రేరేపితమని మండిపడుతున్న కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మాకెన్
- లోక్ సభ ఎన్నికలకు సిద్ధం కాకుండా అడ్డుకోవడానికేనని ఆరోపణ
- ఇన్ కం ట్యాక్స్ ట్రిబ్యులేట్ ను ఆశ్రయించిన కాంగ్రెస్ పార్టీ

# కులగణనకు అసెంబ్లీ తీర్మానం



- కులగణన తీర్మానానికి తెలంగాణ శాసన సభ ఆమోదం
- సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు తీర్మానం ప్రవేశపెట్టిన పొన్నం
- తీర్మానంపై చర్చించిన అధికార, ప్రతిపక్ష పార్టీలు
- తీర్మానంపై చర్చ అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటన

హైదరాబాద్

కులగణన తీర్మానానికి తెలంగాణ శాసన సభ ఆమోదం తెలిపింది. తెలంగాణలో సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై సభలో సుదీర్ఘ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ తీర్మానంపై చర్చించాయి. ఈ తీర్మానానికి చట్టబద్ధత ఉంటేనే ఫలప్రదమవుతుందని బీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచన చేసింది. కులగణన కోసం బిల్లు తీసుకువస్తే తమ పార్టీ మద్దతిస్తుందని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. బీసీ కులగణన విషయంలో ఎలాంటి అపోహలొద్దని.. బలహీన వర్గాలను బలోపేతం చేయడమే తమ ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీసీ కులగణనపై శుక్రవారం అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ సందర్భంగా.. ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని అన్నారు. మంచి కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతోనే -మిగతా3లో

# ఢిల్లీ ఫ్యాక్టరీలో ఎగిసిపడ్డ మంటలు

**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ అలీపూర్‌లోని మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటి వరకు 11 మంది దుర్మరణం చెందారు. ఓ పేయింట్ పరిశ్రమలో గురువారం సాయంత్రం మంటలు చెలరేగాయి. మంటలు సమీపంలోని దుకాణాలతో పాటు ఇండ్లకు వ్యాపించాయి. అలీపూర్‌లోని దయాల్‌పూర్ మార్కెట్‌లోని ఫ్యాక్టరీలో 11 మంది కాలిపోయిన మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదంలో ఒక పోలీసు సహా నలుగురు గాయపడి చికిత్స పొందుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఇద్దరు అగ్నికీలల్లో చిక్కుకుపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. గురువారం సాయంత్రం 5.25 గంటలకు అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం గురించి సమాచారం అందింది.సంఘటనా స్థలానికి చేరుకొని నాలుగు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, మంటల చెలరేగడానికి ముందు ఫ్యాక్టరీలో పేలుడు శబ్దం వినిపించింది. అక్కడ నిల్వ ఉంచిన రసాయనాలతో పేలుడు సంభవించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. 'పరిశ్రమ పక్కనే ఉన్న నాషా ముక్తి కేంద్రంలోకి మంటలు వ్యాపించాయి. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వారిని గుర్తించడం కష్టంగా ఉంది' అని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు తెలియదని.. గల్లంతైన వారి కోసం గాలింపు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. దేశ రాజధాని ఢిల్లీ అలీపూర్‌లోని మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటి వరకు 11 మంది దుర్మరణం చెందారు. ఓ పేయింట్ పరిశ్రమలో గురువారం సాయంత్రం మంటలు చెలరేగాయి. మంటలు సమీపంలోని దుకాణాలతో పాటు ఇండ్లకు వ్యాపించాయి.



అలీపూర్‌లోని దయాల్‌పూర్ మార్కెట్‌లోని ఫ్యాక్టరీలో 11 మంది కాలిపోయిన మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదంలో ఒక పోలీసు సహా నలుగురు గాయపడి చికిత్స పొందుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఇద్దరు అగ్నికీలల్లో చిక్కుకుపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. గురువారం సాయంత్రం 5.25 గంటలకు అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం గురించి సమాచారం అందింది.సంఘటనా స్థలానికి చేరుకొని నాలుగు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, మంటల చెలరేగడానికి ముందు ఫ్యాక్టరీలో పేలుడు శబ్దం వినిపించింది. అక్కడ నిల్వ ఉంచిన రసాయనాలతో పేలుడు సంభవించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. 'పరిశ్రమ పక్కనే ఉన్న నాషా ముక్తి కేంద్రంలోకి మంటలు వ్యాపించాయి. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వారిని గుర్తించడం కష్టంగా ఉంది' అని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు తెలియదని.. గల్లంతైన వారి కోసం గాలింపు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

# పేటీఎం పేమెంట్స్ బ్యాంకు మరో ఎదురుదెబ్బ

**జాబితా నుంచి తొలగించిన ఐహెచ్ఎంసీఎల్..**

**న్యూ ఢిల్లీ :** పేటీఎం పేమెంట్స్ బ్యాంకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఎఙఓఅఙ) అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం బ్యాంక్‌ను తొలగించింది. ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో ఐహెచ్‌సీఎల్ ఈ నిర్ణయం తీసుకున్నది. తాము ప్రకటించిన 32 బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు తీసుకోవాలని సూచించింది. ఈ 32 అధీకృత బ్యాంకుల్లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్ బ్యాంక్ సహా మరికొన్ని బ్యాంకులున్నాయి.అయితే, భారత్‌లో ఎనిమిది కోట్ల మందికిపైగా 'ఫాస్టాగ్' వినియోగదారులు ఉన్నారని.. ఇందులో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (ఖఖఃఒ) మార్కెట్ వాటా దాదాపు 30శాతంగా ఉందని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఔఊంఎ)కు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇంతకు ముందు ఐహెచ్‌సీఎల్ గతేడాది జనవరి




19న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కొత్త ఫాస్టాగ్‌ల జారీని నిలిపివేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫిబ్రవరి 29 తర్వాత కొత్త అకౌంట్స్, డిపాజిట్లు, క్రెడిట్ ట్రాన్సాక్షన్స్ జరుపొద్దని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, నిబంధనలు పాటించకపోవడంతో ఆదేశాలు జారీ చేసినట్లు సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు తాజా ఫాస్టాగ్ కేవైసీ (నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేయడానికి 'ఫాస్టాగ్' యూజర్స్‌ను ప్రోత్సహిస్తున్నట్లు ఐహెచ్‌సీఎల్ పేర్కొంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, త్రిసూర్ డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, సరస్వత్ బ్యాంక్, నాగ్‌పూర్ నాగరిక్ కో–ఆపరేటివ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, కరూర్ వైశ్య బ్యాంక్, జేఅండ్‌కే బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఫినో బ్యాంక్, ఈక్విటబుల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, కాస్మోస్ బ్యాంక్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంలకు 'ఫాస్టాగ్' సేవలు అందిస్తున్నాయి. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఖీఈఎఅ) సాంకేతికతతో కూడిన 'ఫాస్టాగ్' లింకయిన బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా హైవేటోల్ ఫీజులు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్..

**ఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల వేళ.. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు ఊహించని షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన బ్యాంకు అకౌంట్లు అన్ని ఫ్రీజ్ అయ్యాయి. పన్ను చెల్లించలేదన్న కారణంగానే అకౌంట్లను ఫ్రీజ్ చేశారని, ఇందులో రాజకీయ దురేద్దేశం కనిపిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. అయితే కాంగ్రెస్ ఈ విషయాన్ని మీడియా దృష్టికి తెచ్చిన గంటలోపే.. ఆ పార్టీకి ఉపశమనం లభించింది. అకౌంట్లను పునరుద్ధరించినట్లు తెలుస్తోంది.

దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కరెంట్ బిల్ కట్టేందుకు కూడా డబ్బుల్లేక విలవిలలాడింది. స్వయంగా ఆ పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. పార్టీకి చెందిన నాలుగు బ్యాంకు ఖాతాలను ఆదాయపన్ను శాఖ సీజ్ చేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని మాకెన్ ఆరోపించారు. లోక్ సభ ఎన్నికలకు ముందు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఈ పని చేయించిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల అనధికారిక ఆదేశాలతోనే ఆదాయపన్ను శాఖ అధికారులు తమ పార్టీ ఖాతాలను సీజ్ చేశారని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై తాము ఇన్ కం ట్యాక్స్ ట్రిబ్యులేట్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. దీంతో దాదాపు గంట తర్వాత కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను ఆదాయపన్ను శాఖ రిలీజ్ చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలు యథావిధిగా జరుగుతున్నాయని సమాచారం.



వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం కాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా జరిగిన చర్య ఇదని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతరించిపోయిందని, తమ పార్టీ మాత్రమే ఉండాలనే ఉద్దేశంతో బీజేపీ ఇలాంటి నియంతృత్వ పోకడలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీజేపీ తీరుపై తాము న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, న్యాయ పోరాటం ద్వారా తమ హక్కులను సాధించుకుంటామని చెప్పారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రతిపక్షాలతో వ్యవహరిస్తున్న తీరును మీడియా సాయంతో ప్రజల్లోకి తీసుకెళతామని మాకెన్ వివరించారు. బ్యాంకు ఖాతాలను సీజ్ చేయడంతో ఆఫీసు కరెంట్ బిల్లులు, ఉద్యోగుల జీతాలు చెల్లించే పరిస్థితి లేదని మాకెన్ తెలిపారు. పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన 'న్యాయ్ యాత్ర' పైనా దీని ప్రభావం పడుతుందని చెప్పారు.

దేశంలో ప్రజాస్వామ్యం ఉనికి లేకుండా చేస్తున్నారు. ఏక పాలన పార్టీ.. ప్రధాన ప్రతిపక్షం లొంగదీసుకునే యత్నం చేస్తోంది. కానీ, మేం తలొగ్గం. న్యాయవ్యవస్థ, మీడియా, ప్రజల నుండి న్యాయం కోరుతున్నాం అని మాకెన్ చెప్పారు. ఈ చర్యపై న్యాయపరంగా పోరాడతామని అజయ్ మాకెన్ వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలోని ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను (%ఖూు%) ఆశ్రయించామని తెలిపారు.

మరోవైపు ఈ పరిణామంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం స్పందించారు. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బగా అభివర్ణించారాయన. ఎక్స్ ఖాతాలో ఆయన.. " ఎన్నికల కోసం బీజేపీ రాజ్యాంగేతర పద్ధతిలో సేకరించిన సొమ్మును ఖర్చు చేస్తోంది. కానీ, మేం ప్రజల నుంచి సేకరించుకున్న డబ్బును సీజ్ చేసింది. అందుకే బీజేపీ మళ్లీ నెగ్గితే భవిష్యత్తులో ఎన్నికలనేవే ఉండవని.. ప్రజాస్వామ్యం పోయి నియంతృత్వం వస్తుందని మేం చెబుతున్నాం. ఈ విషయంలో న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకుని.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ఈ విషయాన్ని జనాల్లోకి తీసుకెళ్లి నియంతృత్వ పాలన తీరును ఎండగడతాం" అని సందేశం ఉంచారు.

**ఆదాయపన్ను శాఖ వాదన ఇదే..**

ఆదాయపన్ను చెల్లించకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను సీజ్ చేసినట్లు ఇన్ కంట్యాక్స్ డిపార్ట్ మెంట్ వివరించింది. రూ. 210 కోట్ల పన్ను పన్ను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీ చేసింది. సకాలంలో పన్ను చెల్లించకపోవడంతో నిబంధనల ప్రకారమే పార్టీ ఖాతాలను సీజ్ చేసినట్లు పేర్కొంది.

## క్రూడాయిల్‌పై పన్ను పెంపు.. ఎంతో తెలుసా..

ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు పెరుగుతున్న తరుణంలో దేశీయంగా ఉత్పత్తయ్యే క్రూడాయిల్‌పై కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ప్రపంచ మార్కెట్లో తాజాగా ముడి చమురు ధర 80 డాలర్లు దాటిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశీయంగా ఉత్పత్తయ్యే క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ టాక్స్‌ను స్వల్పంగా పెంచింది. పదిహేను రోజులకోసారి సవరించే ఈ పన్నును టన్ను క్రూడాయిల్‌పై రూ.3,300కు చేర్చింది. ఫిబ్రవరి 16 నుంచి ఈ కొత్త రేట్లు అమలులోకి వస్తాయని తెలిపింది. రెండు వారాల క్రితం ఇది రూ.3,200 ఉంది. అలాగే తాజాగా డీజిల్ ఎగుమతులపై ప్రత్యేక అదనపు సుంకాన్ని లీటరుకు రూ.1.50కు పెంచింది. గతంలో దీనిపై పన్నును పూర్తిగా తొలగించి జీరో చేసింది. పెట్రోల్, విమానయాన ఇంధనం ఎగుమతులపై సుంకాన్ని జీరో శాతం వద్దే నిలిపిఉంచింది. ఇంధన కంపెనీలు అధికంగా ఆర్జించే లాభాలపై కేంద్రం విండ్‌ఫాల్ టాక్స్ విధింపును 2022 జూలై 1 నుంచి ప్రారంభించింది. ప్రపంచ మార్కెట్లో రెండు వారాల సగటు ఆయిల్ ధరల ఆధారంగా ప్రతి 15 రోజులకోసారి పన్ను రేట్లను సవరిస్తుంది.




## జైలులోనే మృతి చెందిన పుతిన్ ప్రత్యర్థి

**మాస్కో:** పుతిన్‌ను తీవ్రంగా విమర్శించే నేతగా పేరున్న జైలులో ఉన్న రష్యా ప్రతిపక్ష పార్టీ నేత అలెక్సీ నావల్నీ(47) జైలులోనే మృతి చెందారు. ఈ విషయాన్ని యమాలో నెనెట్స్ ప్రాంత జైలు సర్వీసు డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. నావల్నీ పలు రాజకీయ ప్రేరేపిత కేసుల్లో దోషిగా తేలడంతో 2021 నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్నారు. నావల్ని గతంలో రష్యా ఇన్ ద ఫ్యూచర్ ప్రతిపక్ష పార్టీని లీడ్ చేయడంతో పాటు పుతిన్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై పోరాడేందుకు యాంటీ కరప్షన్ ఫౌండేషన్ స్థాపించారు. నావాల్ని మరణంపై పుతిన్‌కు సమాచారమందినట్లు రష్యా మీడియా కథనాలు ప్రచురించింది. 'ఫిబ్రవరి 16న కరక్షనల్ కాలనీ(జైలు) నెంబర్ 3లో కొంత సేపు నడక తర్వాత నావాల్ని కాస్త ఇబ్బందిగా ఫీలయ్యారు. ఆ వెంటనే ఆయన స్పృహ కోల్పోయారు. తర్వాత వైద్యులు వచ్చి నావల్నీకి అత్యవసర చికిత్స అందించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. అనంతరం డాక్టర్లు నావల్నీ మృతి చెందినట్లు ధృవీకరించారు' అని ఫెడరల్ ప్రిజన్ సర్వీస్ కార్యాలయం వెల్లడించింది.



## నేపాల్‌లోనూ మన యూపీఐ సేవలు




పొరుగు దేశం నేపాల్ లోనూ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) సేవలను భారతీయులు వినియోగించుకోవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈమేరకు నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ ఆర్ బీ) తో ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. నేపాల్ లో ప్రస్తుతం వినియోగిస్తున్న నేషనల్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (ఎన్ పీఐ), యూపీఐల మధ్య లింకేజ్ కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. త్వరలోనే పొరుగు దేశంలో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించింది. దీంతో ప్రపంచంలోని ఏడు దేశాలలో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అయిందని తెలిపింది. భూటాన్, ఒమన్, మారిషస్, శ్రీలంక, నేపాల్, ఫ్రాన్స్, యూఏఈ దేశాలలో పర్యటించే భారతీయులు ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐలతో చెల్లింపులు జరిపే అవకాశం ఉందని ఆర్బీఐ పేర్కొంది.

## ఢిల్లీ అసెంబ్లీ.. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన కేజ్రీవాల్

**ఢిల్లీ:** సీఎం కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో తన ప్రభుత్వంపై విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన అనంతరం సభ వాయిదా పడింది. శనివారం అసెంబ్లీలో విశ్వాస తీర్మానంపై చర్చ జరగనుంది. తన పార్టీ ఎమ్మెల్యేలను చీల్చి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజా నోటీసుల నేపథ్యంలో ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస తీర్మానంపై చర్చ జరపడం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈడీ వరుసగా పంపిన సమన్లను కేజ్రీవాల్ తిరస్కరించడంతో కోర్టు ద్వారా తాజాగా ఈడీ ఆయనకు సమన్లు పంపిన విషయం తెలిసిందే. దీంతో 19న ఈడీ ముందు విచారణకు కేజ్రీవాల్ హాజరవ్వక తప్పని పరిస్థితి నెలకొం?ది.



## ప్రియాంక గాంధీకి అస్వస్థత.. ఆసుపత్రిలో చేరిక

**ఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంక గాంధీ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర త్వరలో యూపీలో ప్రవేశించనుంది. ఈ యాత్రలో రాహుల్‌తో పాటు ప్రియాంక కూడా పాల్గొంటున్నారు. ప్రస్తుతం అనారోగ్యం కారణంగా ప్రస్తుతానికి బ్రేక్ ఇస్తున్నట్టు ఆమె ప్రకటించారు. ఆరోగ్యం కుదుటపడిన తరవాత మళ్లీ యాత్రలో పాల్గొంటానని ఎక్స్ వేదికగా ప్రియాంక వెల్లడించారు. 'యూపీలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనాలని చాలా ఆసక్తిగా ఎదురు చూశాను. కానీ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చింది. కాస్త ఆరోగ్యం కుదుటపడిన తర్వాత మళ్లీ యాత్రలో పాల్గొంటాను. ఈలోగా యూపీలోకి యాత్ర కోసం అడుగు పెడుతున్న అందరికి నా అభినందనలు. రాహుల్ గాంధీకి కూడా శుభాకాంక్షలు చెబుతున్నాను" అంటూ ప్రియాంక గాంధీ ట్వీట్ చేశారు.



## రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

**రైతుల బ్యాంకు రుణాలు రెండు లక్షలు మాఫీ చేయాలి**

**ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా ఇవ్వాలి**

**విద్యుత్తును ప్రైవేట్ పరం చేయకుండా, మోటార్లకు మీటర్లు బిగించరాదు**


**ఢిల్లీలో రైతాంగ పోరాటంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి**

**కౌతాళం :** మోడీ కార్పొరేట్లకు రెడ్ కార్పొరేట్ల పరుస్తూ రైతాంగం పై ముళ్ల బుల్లెట్లు కురిపిస్తున్న వైఖరిని ఖండించాలని గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా కౌతాళంలో ర్యాలీ, అంబేద్కర్ సర్కిల్లో రాస్తారోకో సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జగదీష్ సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేస్తాను అని హామీ ఇచ్చి, వాటిని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నది .విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టి ది .కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువుల్ల అన్నిటి పైన జిఎస్టి పేరుతో పన్నులు పెంచిందని అన్నారు .గత 10 సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాలు వల్ల అదా ని, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా ,పేద ప్రజలు, రైతులు ,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు లక్ష యాభై వేల మంది బలస్మరణం పాలయ్యారని వారన్నారు. మండలంలో సంవత్సరం వర్షాలు లేక రైతులు వేసిన అన్ని రకాల పంటలు ఎండిపోయిన వి .పత్తి ,మిరప పెట్టిన పెట్టుబడులు కూడా రాక అప్పుల పాలై బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలు వలసలు పోయినారు .పత్తికి ఎకరాకి 50, 60 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టినారు.

# కులగణనకు అసెంబ్లీ తీర్మానం

-మొదటి పేజీ తరువాయి

ఈ తీర్మానాన్ని సభ ముందుకు తెచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయటపెట్టారా.? అని ప్రశ్నించారు.తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీసీ కులగణనపై మంత్రివర్గంలో తీర్మానం ప్రవేశపె ట్టామని.. ఎవరూ అడగకుండానే సభలో ప్రవేశపెట్టామని సీఎం రేవంత్ అన్నారు. పాలితులుగా ఉన్న వారిని పాలకులుగా చేయడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించి వాళ్ల ఆర్థిక ప్రయోజనాలను నిలబెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. 'కులగణనపై చర్చను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తోంది. కులగణనను అమలు చేసే క్రమంలో న్యాయ, చట్టపరమైన చిక్కులపై అనుమానం ఉంటే సూచనలివ్వండి. అంతేకానీ, తీర్మానానికే చట్టబద్ధత లేదన్నట్లుగా మాట్లాడడం మనందరికీ మంచిది కాదు. మేం రహస్యంగా ఏమీ చేయడం లేదు. ఈ తీర్మానంపై రాష్ట్ర జనాభాలో అరశాతం ఉన్న వాళ్లకు బాధ ఉండొచ్చు. రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాం. లెక్కలు బయటకు వస్తే 50 శాతం జనాభా ఉన్న వాళ్లకు రాజ్యాధికారంలో ఎక్కడ భాగం ఇవ్వాల్సి వస్తుందోనన్న బాధ ఉంటుందేమో.?. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రావాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్తశుద్ధిపై మాకు ఎలాంటి అనుమానం లేదు. కానీ సహవాస దోషం అన్నట్టుగా కొంతమంది పక్కన కూర్చోవడంతో ఆయన్నూ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంత మంచి తీర్మానం చేసినప్పుడైనా దాన్ని స్వాగతించి సూచనలు చేయాల్సిందిగా కోరుతున్నాం. సహేతుకమైన సూచనలను మేం పరిగణలోకి తీసుకుంటాం.' అని రేవంత్ స్పష్టం చేశారు.కులగణనపై ప్రజలకు అనుమానం లేవనెత్తేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. చట్ట సభల్లో అన్ని కులాలకు న్యాయం చేసేందుకు కులగణన ప్రక్రియ చేపట్టామని అన్నారు. దీనిపై మాకు ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవని.. గతంలో కాంగ్రెస్ హయాంలో జస్టిస్ కమిటీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే



చేశామని గొప్పలు చెప్పుకొనే బీఆర్ఎస్ నేతలు.. ఆ సర్వేను సభలో ప్రవేశపెట్టారా.? అని నిలదీశారు. 'మేనిఫెస్టోలపై ఓ రోజు చర్చిద్దాం. 2014, 2018, 2023లో పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేకంగా చర్చిద్దాం. ఈ పదేళ్లు మీరేం చేశారు. ఈ 60 రోజుల్లో మేం ఏం చేశామో చర్చిద్దాం. సభలో తీర్మానం ప్రవేశపెట్టింది మేమే' అని సీఎం స్పష్టం చేశారు.

### మంచిదే కానీ

తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రవేశపెట్టారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. కాగా, కులగణనను తాము ఆహ్వానిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత కడియం తెలిపారు.'అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంప్లాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుంది.' అని భట్టి తెలిపారు.అసెంబ్లీలో కులగణన తీర్మానాన్ని తాము స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కానీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో స్పష్టత లేదని.. దీనిపై క్లారిటీ ఇవ్వాలని అన్నారు. 'జనం, కులం అంటూ ద్వంద్వ వైఖరి కనిపిస్తోంది. జనగణన చేసే హక్కు రాష్ట్రాలకు లేదు. కులగణన మాత్రమే చేసే హక్కు ఉంటుంది. తీర్మానానికి చట్ట బద్ధత అయినా కల్పించాలి. లేదా న్యాయపరంగా అయినా ముందుకు వెళ్లాలి. ఎలాంటి చట్ట బద్ధత లేకుండా తీర్మానం పెడితే లాభం ఉండదు. కులగణన చేపట్టిన ఆయా రాష్ట్రాలు న్యాయపరంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.' అని పేర్కొన్నారు.దీనిపై మంత్రి పొన్నం సమాధానమిచ్చారు. బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని.. ప్రతిపక్షాలకున్న సందేహాలు నివృత్తి చేసే బాధ్యత తమదే అని స్పష్టం చేశారు. ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వొచ్చని.. దానిపై ప్రత్యేక చర్చ చేయండి అంటూ వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అయితే, పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. తీర్మానం కాదు చట్టం చేయాలని అన్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకూ అవకాశం ఉండకూడదని చెప్పారు. 'కులగణన పూర్తి కాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుంది. ఈ ప్రక్రియ తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.' అని పేర్కొన్నారు.ఎంబీసీలను మొదట గుర్తించినదే తెలంగాణ సీఎం కేసీఆర్ అని గంగుల ఈ సందర్భంగా అన్నారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని.. బీసీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్ లో ఇప్పటికే కుల గణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని గుర్తు చేశారు.

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

-మొదటి పేజీ తరువాయి

హామీలను అమలు చేయడం పక్కన పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి సూట్ కేసులు మోస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ రాహుల్ గాంధీ కోసం కాంట్రాక్టర్లను, బిల్డర్లను, కంపెనీలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నదని అన్నారు. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కర్నాటక నుంచి సూట్ కేసులు వస్తే.. ఇప్పుడు తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వైసీపీ నాయకులు వెల్లల రామ్మోహన్ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది కానీ అమలు చేయడం లేదు. ఢిల్లీకి సూట్ కేసులను మోసే పనిలో ఉన్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటక నుంచి ఇక్కడికి సూటు కేసులు వచ్చాయి. రాహుల్ గాంధీ కోసం తెలంగాణలో బిల్డర్ల దగ్గర, కంపెనీలు, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ బెదిరిస్తున్నది. ఆ పార్టీ నేతల మాటలు కోటలు దాటుతాయి కానీ.. ఆరు గ్యారంటీల అమలు లేదు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ లా కాదు.. చేసేదే చెప్తుంది.. చెప్పేది చేస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన పీవీ నర్సింహారావును మోదీ ప్రభుత్వం గౌరవించింది. పీవీ చనిపోతే.. ఆయన పార్థీవ దేహాన్ని ఏఐసీసీ ఆఫీసులోకి అప్పటి కాంగ్రెస్ పార్టీ రానియ్యలేదు. ఆయనకు స్మృతి వనం నిర్మించలేదు. ఢిల్లీలో అంత్యక్రియలు నిర్వహించనీయలేదు. ఆయన పార్థీవ దేహాన్ని హైదరాబాద్ కు పంపిన చరిత్ర కాంగ్రెస్ ది. ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అయినా.. మోదీ ప్రభుత్వం పీవీ సేవలను గుర్తించి ఆయనకు భారత రత్న ఇచ్చింది"అని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే..

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని కిషన్ రెడ్డి విమర్శించారు. "ఈ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. ఈ రెండు పార్టీలు మజ్లిస్ పంచన చేరుతాయి. బుజ్జగింపు



రాజకీయాలు చేస్తాయి. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ మీద దర్యాప్తు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధైర్యం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ కూడా అవినీతి పార్టీ కాబట్టి. సీబీఐతో విచారణ జరిపించాలని మేము డిమాండ్ చేస్తే.. విజిలెన్స్ పేరుతో కాలయాపన చేస్తున్నది. విజిలెన్స్ తో అయ్యేది లేదు.. పోయేది లేదు. కాంగ్రెస్ చెయ్యి బస్మాసుర హస్తం.. చేయ్యి గుర్తుకు ఓటేస్తే.. అదే చెయ్యిని ప్రజల తలపై పెట్టి మోసం చేస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వక వారు జీహెచ్ఎంసీ ముందు ధర్నా చేసే దుర్మార్గ స్థితికి తీసుకువస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని మరింత దిగజార్చనుంది. హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తున్నా.. జీహెచ్ఎంసీకి నిధులు ఇవ్వడం లేదు"అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

### మోదీతోనే తెలంగాణ అభివృద్ధి

గత తొమ్మిదన్నరేండ్లలో మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. "రూ.400 కోట్లతో చర్లపల్లి, రూ.720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్, రూ. 450 కోట్లతో కాచిగూడ, రూ. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్లను మోదీ ప్రభుత్వం. ఎయిర్ పోర్టు తరహాలో సికింద్రాబాద్ స్టేషన్ డెవలప్ కానుంది. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే, పెట్టుబడులు, ఉద్యోగాలు రావాలంటే మోదీ నాయకత్వం.. బీజేపీ నాయకత్వం అవసరం. భద్రాద్రి అభివృద్ధికి రూ.50 కోట్లు ఇచ్చారు. వరంగల్ రామప్ప దేవాలయానికి మోదీ కృషితో యునెస్కో గుర్తింపు వచ్చింది. జోగిలాంబ దేవాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణలో లక్షా 20 వేల కోట్ల రూపాయల విలువైన రహదారుల నిర్మాణం జరిగింది. హైదరాబాద్ చుట్టూ రూ.26 వేల కోట్ల ట్రిపుల్ ఆర్ రోడ్డును మోదీ మంజూరు చేశారు. తెలంగాణ అభివృద్ధిలో ఇది గేమ్ చేంజర్ కానుంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత మోదీది"అని పేర్కొన్నారు.

### ఉగ్రవాదంపై ఉక్కుపాదం

దేశంలో ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. "నిత్యం ఉగ్రవాదుల బాంబులతో రావణకాష్ఠంలా మండే కశ్మీర్ లో 370 ఆర్టికల్ ఎత్తేసి.. అక్కడ శాంతి నెలకొల్పిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది. దేశంలో శాంతి భద్రతలు మెరుగయ్యాయి. హైదరాబాద్ లో ఒకప్పుడు బాంబు పేలుళ్లు, ఉగ్రవాదుల చేతిలో పలువురి హత్యలు జరిగేవి. మోదీ వచ్చిన తర్వాత ఐఎస్ఐ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. పాక్ లో ఇండియన్ కరెన్సీ ముద్రించి భారత్ లో చెలామణి చేసేవారు. ఇప్పుడు అది ఆగింది. ప్రపంచం దృష్టిలో పాక్ ను దోషిగా నిలబెట్టిన ఘనత మోదీ ప్రభుత్వానిది. రొట్టె ముక్క కోసం ఇప్పుడు పాకిస్తా న్ లో ప్రజలు కొట్టుకుంటున్నారు. ఒకప్పుడు ఉగ్రవాదులు దేశంలో దాడులు చేస్తే.. ప్రభుత్వాలు మౌనంగా ఉండేవి. కానీ మోదీ అలా కాదు.. దేశంలో దాడులు జరిపిన టెర్రరిస్టులను గుర్తించి సర్జికల్ స్ట్రైక్ లు, ఎయిర్ స్ట్రైక్ లు చేసి వారిని మట్టుబెట్టారు. కాంగ్రెస్ హయాంలో ఎంపీలు, మంత్రులు అవినీతి ఆరోపణలతో, కుంభకోణాలతో జైలుకు వెళ్లారు. తొమ్మిన్నర ఏండ్ల మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. వచ్చే 25 ఏండ్లలో ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా భారత్ ను నిలబెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. అందులో భాగస్వామ్యం అయ్యేందుకు మనం సిద్ధమవ్వాలి"అని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేయండి

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో శుక్రవారం కులగణణ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. కుల గణనపై కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇవ్వలేదని, అయినా సభలో తీర్మానం చేస్తున్నారన్నారు. ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలపై తొలుత తీర్మానం చేయాలని సూచించారు. కుల గణన కంటే ముందు సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ సభలో పెట్టాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వల్ల ఎవరికి లాభం జరిగిందో చెప్పాలన్నారు. 'మేం కులగణన తీర్మానానినికి మద్దతు ఇస్తున్నాం. దీనికి సంబంధించి న్యాయమైన అంశాలపై జాగ్రతగా ఉండాలి. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దేశాభివృద్ధిలో మైనార్టీల పాత్ర ఉంది. ముస్లింలు ఇందిరా నుంచి సోనియా గాంధీ వరకు మద్దతు కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్‌కు సహకరించాం. బీసీ, దళిత వర్గాల కోసం కొట్లాడితే లీడర్లంటారు. మేము మా మైనార్టీల కోసం కొట్లాడితే మాత్రం బీజేపీ బి – టీమ్ అంటున్నారు' అని ఒవైసీ మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ పనితీరుపై ఈ



సందర్భంగా అక్బరుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిజినెస్ ఏముంటుందో ముందుగా తెలియడం లేదన్నారు. 13వ తేదీ వరకు మాత్రమే బీఏసీ సమావేశాల్లో చర్చించారని, తర్వాత అసెంబ్లీలో ఏం జరుగుతుందో సమాచారం లేదని ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టార్గెట్ 8

**హైదరాబాద్ :** తెలంగాణ పార్లమెంటు ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలను సాధించిన కమలం పార్టీ అదే సంఖ్యను టార్గెట్ గా పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. గత ఎన్నికల్లో నాలుగు పార్లమెంటు స్థానాలను బీజేపీ గెలుచుకుంది. సికింద్రాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాల్లో కమలం పార్టీ గత ఎన్నికల్లో విజయం సాధించింది. ఇప్పుడు ఆ స్థానాలతో పాటు మరో నాలుగు నుంచి ఐదు అంటే ఎనిమిది నుంచి తొమ్మిదిస్థానాలను గెలుచుకుని పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచుకోవాలని వ్యూహరచనలు చేస్తుంది. వరంగల్, మహబూబ్‌నగర్, పెద్దపల్లి, మల్కాజ్‌గిరి, మహబూబాబాద్ స్థానాలపై కన్నేసింది. ఈ స్థానాల్లో గట్టి అభ్యర్థులను రంగంలోకి దించి ఎలాగైనా గెలుచుకునే దిశగా కమలం పార్టీ వ్యూహాలను రచిస్తుంది. ఈ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే బీజేపీ సర్వేలు చేయించినట్లు తెలిసింది. ఆదివాసీలు, మాదిగ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జెండా ఎగరవేయాలన్న లక్ష్యంతో బీజేపీ నేతలున్నారు. అక్కడ తమకు సానుకూల వాతావరణం ఉందని గుర్తించిన పార్టీ అధినాయకత్వం అక్కడ పోటీ కోసం అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే పలు దఫాలుగా సర్వేలు నిర్వహించిన బీజేపీ త్వరలోనే అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలోకి పంపాలని నిర్ణయించినట్లు తెలిసింది. దక్షిణ భారత దేశంలో తెలంగాణలోనే కొంత అనుకూలమైన వాతావరణం కమలం పార్టీకి ఉంది. కర్ణాటక తర్వాత తెలంగాణలోనే ఎక్కువ స్థానాలను గెలుచుకునే హోప్స్ ఉన్నాయి. అందుకే ఇక్కడ ఎక్కువగా ఫోకస్ చేయాలని భావిస్తుంది. అగ్రనేతలందరినీ పంపి ప్రచారాన్ని ఉధృతం చేయాలని నిశ్చయించింది. ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ఎక్కువ సంఖ్యలో సభలో పాల్గొనేలా ప్లాన్ చేసింది. బహిరంగ సభలతో పాటు రోడ్‌షోలను కూడా నిర్వహించేందుకు రెడీ అయింది. ప్రచారం కోసం ప్రత్యేకంగా ప్లాన్ ను రూపొందించాలని కేంద్ర నాయకత్వం నుంచి రాష్ట్ర పార్టీకి ఆదేశాలు అందినట్లు తెలిసింది. కొన్ని నియోజకవర్గాల్లో సరైన అభ్యర్థులు దొరకకపోతే ఇతర పార్టీల నుంచి లీడర్లను తీసుకోవాలని కూడా ఆ పార్టీ భావిస్తుంది. తెలంగాణలో ఎనిమిది నుంచి తొమ్మిది స్థానాలను గెలుచుకునే లక్ష్యంతో పనిచేయాలని ఇప్పటికే ముఖ్యనేతలకు పార్టీ కేంద్ర నాయకత్వం సూచించిందని సమాచారం. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కూడా పంపాలని రాష్ట్ర శాఖను కోరినట్లు తెలిసింది. ఒక్కొక్క పార్లమెంటు నియోజకవర్గానికి రెండు నుంచి మూడు పేర్లను స్క్రూటినీ చేసి పంపాలని సూచించిందని, త్వరలోనే అన్ని పార్టీల కంటే ముందుగా అభ్యర్థిని ఖరారు చేయాలన్న ఉద్దేశ్యంతో భారతీయ జనతా పార్టీ ఉంది. మరి ఈసారి తెలంగాణలో మోడీ మ్యాజిక్ పనిచేస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## బీజేపీతో పొత్తు ఉంటుంది

-మొదటి పేజీ తరువాయి

వచ్చే కొద్ది రోజుల్లో తెలుస్తుంది.



### మల్లారెడ్డి ఏమన్నాడంటే..

"బీజేపీతో బీఆర్ఎస్‌కు పొత్తు ఉండే అవకాశం ఉంది, మా ఎమ్మెల్యేలు ఎవరూ పార్టీ మారే ప్రసక్తే లేదు, అసలు మా ఎమ్మెల్యేలు ఎవరూ బీజేపీతో టచ్‌లోనే లేరు, రెండు పార్టీలు పొత్తుతో పోటీ చేస్తే.. బీఆర్ఎస్‌కు మల్కాజ్ గిరి సీటు ఇస్తారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉండే అవకాశమున్నప్పుడు.. మా ఎమ్మెల్యేలు టచ్ లో వున్నారని బండి సంజయ్ ఎలా మాట్లాడతారు? బండి సంజయ్‌తో అయ్యేది లేదు...పొయ్యేది లేద" అన్నారు మల్లారెడ్డి లోక్‌సభ సీటు గురించి మాట్లాడుతూ.. "మా మల్కాజిగిరి లోక్‌సభ టిక్కెట్ భద్రంగా వుంది, బీజేపీతో బిఆర్ఎస్ పొత్తు ఉన్నా మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం మాదే. మా అల్లుడు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కుటుంబం వేరు, మా కుటుంబం వేరు. నా కొడుకుకు టిక్కెట్ ఇస్తే మాదంతా ఉమ్మడి కుటుంబం అని ప్రచారం చేయడం కరెక్ట్ కాదు. మా యూనివర్సిటీల్లో అక్రమ కట్టడాలు వుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధించాలనుకుంటే నేను ఏం చేయలేను" అన్నాడు మల్లారెడ్డి.

### మల్లారెడ్డి మాటలకు నేపథ్యమేంటీ?

ఇవ్వాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి బండి సంజయ్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఐదుగురు %దీ=నా% సిట్టింగ్ ఎంపీలు తమతో టచ్‌లో ఉన్నారంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. "బీఆర్ఎస్‌తో మాకు పొత్తు లేదు. కేసీఆర్ డ్రామా ఆడుతున్నారు. మోదీ.. అవినీతి పార్టీలతో పొత్తు పెట్టుకునే పరిస్థితి లేదు. అధికారంలో ఉన్నప్పుడే %చీణా%లో బీఆర్ఎస్‌ను చేర్చుకోలేదు. ఎటుకాని %దీ=నా% పార్టీని ఇప్పుడు ఎందుకు చేర్చుకుంటాం.? ప్రస్తుతమున్న బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు పక్క దారులు చూసుకుంటున్నారు. పొత్తులు అనేది కేసీఆర్ సృష్టి" అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ వలసలు

-మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలోనే పలు దఫాలు చర్చలు జరిపిన పట్నం కుటుంబసభ్యులు ఎట్టకేలకు ఎంపీ సీటు కోసం లైన్ క్లియర్ కావడంతో సునీతా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు కాంగ్రెస్ ఏ విధమైన హామీ ఇచ్చిందనే అంశం కూడా ఆసక్తికరంగా మారింది. బొంతు రామ్మోహన్ సికింద్రాబాద్ లేదా మల్కాజ్‌గిరి లోక్ సభ సీటు ఆశిస్తున్నట్టు సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఎంపీ సీటుపై ఏ విధమైన హామీ ఇచ్చిందన్నదీ ఆసక్తికరంగా మారింది. అయితే టీకాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు రామ్మోహన్.కాంగ్రెస్‌లో చేరిన మరో నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి సైతం మల్కాజ్‌గిరి నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నారు. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ స్వయాన మామ అయిన చంద్రశేఖర్ రెడ్డి, గతంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయితే ఆయనకు బీఆర్ఎస్ తరపున పోటీ చేసే అవకాశం రాలేదు. తాజాగా ఆయన కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆయనకు సీటు విషయంలో హస్తం పార్టీ ఏ రకమైన హామీ ఇచ్చిందనే అంశంపై చర్చ జరుగుతోంది.హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వికారాబాద్ జడ్ పి చైర్మన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బొంతు రామ్మోహన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్ని బిఆర్ఎస్ నుంచి హైదరాబాద్ మేయర్ గా సేవలందించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఉప్పల్ నియోజకవర్గం సీటు ఇవ్వాలని బిఆర్ఎస్ అధిష్టానాన్ని అడిగినా ఆయనకు టికెట్ దక్కలేదు. దీంతో బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి బొంతు కాంగ్రెస్ లో చేరారు. జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య కూడా కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో రెండు సీట్లకే పరిమితమయింది. అందుకే పార్లమెంట్ ఎన్నికల నాటికి పుంజుకోవాలన్న లక్ష్యంతో ఇతర పార్టీల నేతలను ఆకర్షిస్తున్నారు. చాలా మంది నేతలు కాంగ్రెస్ లోకి చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పార్టీలో చేరిన వారిలో పట్నం మహేందర్ రెడ్డి చేవెళ్ల నుంచి పార్లమెంట్ కు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయిపార్టీలో చేరిన తర్వాత నేతలు మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ ను కలిశారు.

## సంపాదకీయం

# బంజారాలకు చైతన్య ప్రదాత

ఏ యుగాన్ని చూసినా ఆ యుగంలో ఒక పుణ్య పురుషుడు ఉద్భవిస్తాడు. అతడు ధర్మాన్ని, నీతిని ఏకం చేసి జాతి కోసం పాటు పడతాడు. అలా వచ్చినవారే శ్రీరాముడు, కృష్ణుడు, మహమ్మద్ ప్రవక్త, యేసుక్రీస్తు. ఇదే విధంగా బంజారా జాతిలో చూసినట్లయితే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. మహారాజ్ సేవాలాల్ బంజారా జాతిని ఒక తాటిపై తీసుకు వచ్చాడు. వారిలో చైతన్యం నింపాడు. వారికి ధర్మాన్ని బోధించి, ఆచరించే విధంగా ప్రోత్సహించాడు. బంజారా సంప్రదాయాన్ని, సంస్కృతిని కాపాడాలని ఆదేశించాడు. సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి ఉపాసకుడు. దేవిని నిరంతరం ఆరాధించేవాడు. నిరంతరం బంజారా జాతికోసమే పాటుపడేవాడు. సేవాలాల్ మహారాజ్ 15 ఫిబ్రవరి 1739లో అనంతపూర్ జిల్లా గుత్తి మండలం సేవాఘడ్ రాంజీనాయక్ తండాలో జన్మించాడు. ఈయన దేవి మేరమ్మ (జగదాంబ) అనుగ్రహంతో జన్మించాడు. తల్లి ధర్మణిబాయి, తండ్రి భీమానాయక్. భీమా నాయక్‌కి సంతానం లేకపోతే దేవి మేరమ్మ (జగదాంబ) గురించి ఘోరమైన తపస్సు చేస్తాడు. అతని తపస్సును మెచ్చి దేవి మేరమ్మ 'భీమా ఎందుకు ఇంత ఘోరమైన తపస్సు చేస్తున్నావు. ఏం ఆపద వచ్చింద' ని అడుగుతుంది. భీమా 'తల్లి నాకు సంతానం లేద' ని చెబుతాడు. 'నీకు సంతానం ఇస్తాను కానీ, నాకో వాగ్దానం చెయ్యాలి. దానికి నీవు ఒప్పుకుంటే సంతానం ప్రసాదిస్తాను' అని చెప్పింది. భీమా 'సరే తల్లి' అని అంటాడు. అప్పుడు మేరమ్మ 'నీ తొలిచూరు బిడ్డను నాకు భక్తుడిగా చెయ్యి' అని అడుగుతుంది. సంతానం లేని భీమా ఆలోచించకుండా అలాగే మాట ఇస్తాడు. అప్పుడు దేవి మేరమ్మ 'కాళ్యాకుండ్' (కాళ్యాకుండ్ అనే పేరు గల నీటిగుండం)లో స్నానం చేసి తన ఒంటిపైన మైలని ముద్దగా చేసి ఇస్తుంది. అప్పుడు భీమా నాయక్‌కి సేవ, హప్ప, బద్దు, భాణ అనే నలుగురు కుమారులు జన్మించారు. అందులో పెద్దవాడు సేవాలాల్ మహారాజ్ పెరిగిన తరువాత కొంత కాలంలో మేరమ్మ (జగదాంబ) ప్రత్యక్షమై సేవాలాల్‌ని నాకు అప్పజెప్పమని భీమనాయక్‌ను అడుగుతుంది. అమ్మ వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం సేవాలాల్ అందుకు ఒప్పుకోడు. తల్లిదండ్రులు సేవాలాల్‌ను అమ్మవారికి అప్పగిస్తుంటే నేను శాకాహారిని జగదాంబ మాంసాహారి కనుక ఆమెకు నేను ఎలాంటి జీవాలను బలి చేయదలచుకోలేదని అంటాడు. అప్పుడు మేరమ్మ సేవాలాల్‌కు ఎన్నో కష్టాల పాలు చేస్తుంది. అయిన సేవాలాల్ చలించడు. చివరకు తండా వాసులను కష్టాల పాలు చేస్తుంది. ఇదంతా సేవాలాల్ కారణంగా జరుగుతుందని తండావాసులు, తండా నుంచి ఆయనను బహిష్కరిస్తారు. కానీ అమ్మవారికి మేకలను బలి ఇస్తే అమ్మవారు శాంతిస్తారని ప్రజలు నమ్ముతారు. వారి కోరిక మేరకు సాతీ భావానీలకు మేకపోతు బలి ఇవ్వడానికి నిశ్చయించుకుంటారు. ఏడు మేకలను ఏడుగురు అమ్మవారుల ముందు ఉంచుతారు. కాని సేవాలాల్ ప్రజల మూఢనమ్మకానికి ఏకీభవించడు. ఎందుకంటే ఆయన అమాయక మూగజీవుల్ని బలి చేస్తుంటే చూడలేక, ఒకవేళ అమ్మవారికి బలే ఇష్టమైతే నేనే బలైపోతానని సేవాలాల్ ప్రజల సమక్షంలో తన తలను ఖండిరచుకొని అమ్మవారి కాళ్ళ దగ్గర పడేస్తారు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇచ్చి ఆదుకోమని ప్రార్థిస్తాడు. దేవి సేవాలాల్ శిరస్సును తిరిగి అతని శరీరానికి జోడించి జీవం పోస్తుంది. ఇన్నాళ్ళు నేను పెట్టే పరీక్షలో సేవాలాల్ నెగ్గాడు. నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు అయిన ఇతని నాయకత్వంలో ప్రయాణించండి అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి సేవాలాల్ జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి అన్ని విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు. ఆరునెలల ప్రాయంలోనే సేవాలాల్ కొండపైన చాముండేశ్వరీ దేవతా మూర్తులతో ఆటలు ఆడుకునేవాడు. సేవాలాల్– చాముండేశ్వరి అమ్మవారు ఆటలు ఆడడం రహస్యంగా భీమా నాయక్ గమనించి అడిగితే ప్రతి దినం అలాగే ఆడుకుంటామన్నాడు. తల్లిసద్ది కట్టిస్తే అది ఎవరికో ఇచ్చి ఆవుల వెంట అడవులోనికి పోయేవాడు. బంకమట్టితో రొట్టెలు చేసి తినేవాడు. ఈ విచిత్ర ప్రవర్తన తల్లిదండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. సేవాలాల్ మహారాజ్ ఆలమందను మేపడానికి గడ్డి, నీళ్ళు ఉన్న ప్రదేశానికి తీసుకెళ్ళేవారు. అలా వలసలుగా ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా నుంచి మహారాష్ట్ర పౌర్యఘడ్ వరకు వెళ్ళారు. ఆ క్రమంలో హైదరాబాద్‌ని నిజాం పరిపాలిస్తున్నాడు. నిజాం సేవాలాల్ మహిమను చూసి అతనికి కొన్ని కొండన్ని కానుకగా ఇచ్చాడు. అవే నేటి 'బంజారా హిల్స్'. జంగీ, భంగీలు ఆవులను నైజాం ప్రాంతంలోని బిడారులకు దానం చేసుకుంటూ వెళ్తున్నప్పుడు ఆ ఆవుల మందను నైజాం సైన్యం అడ్డగిస్తుంది. జంగీబుూ భంగీ, సైనికుల మధ్య యుద్ధం జరుగుతుంది. నిజాం సైనికులు ఓడిపోతారు. ఈ విషయం నిజాంకి తెలియజేస్తారు. అప్పుడు నిజాం జంగీ, భంగీ ధైర్యసాహసాలకు మెచ్చి వారిని రాజ దర్బారుకు ఆహ్వానించి ఒక రాజపత్రము (శాసనం) విడుదల చేస్తాడు. ఆ శాసనం ప్రకారం జంగీ, భంగీ వారి ఆవుల మందలు ఎక్కడైన మేపుకొనుటకు పూర్తి స్వేచ్ఛను కల్పించాలని, ఎక్కడైతే నవాబుల గుర్రాలు మేస్తాయో అక్కడ కూడా జంగీ, భంగీల మందలు మేస్తాయి. బంజార భాషలో ఇలా అంటారు. రంజన్ కా పాణి (కుండలోని నీళ్ళు), ఛప్పర్ కా ఘాస్ (పచ్చని గడ్డి), ఏక్ దిన్ కా తీన్ ఖూన్ మాపి (ఒక్క రోజులో మూడు హత్యలు మాఫీ), జహా అసఫ్ ఖాన్ కా ఘోడ (ఎక్కడి వరకు అసఫ్ ఖాన్ గుర్రాలు సంచరిస్తాయో), వహా జంగి, భంగీ కా బైల్ (అక్కడి వరకు జంగి, భంగీల ఎడ్లు ప్రయానిస్తాయి) నిజాం రాజ్యంలో ఎక్కడైనా, ఎప్పుడైనా జంగి, భంగీల ఆలమందలు పచ్చని గడ్డి మేయవచ్చు. నీళ్ళు తాగవచ్చు. వారిని ఎవరు కూడా ఆపడానికి లేదు. పన్నులు వసూలు చేయడం చేయకూడదని ఆజ్ఞ ఇచ్చాడు. ఇలా సంత్ సేవాలాల్ మహారాజ్ అనంతపురంలో మొదలు పెట్టిన వలసను కొనసాగిస్తూ పోయాడు. ఒక ఊరిలో పెళ్ళి చేసుకునే పెళ్ళి కొడుకు మరణిస్తాడు. సేవాలాల్ మహిమ వల్ల బతికిస్తాడు. గరిశ్యా షాండ్ (ఎద్దు): గరిశ్యా షాండ్ ఆ మంద ముందుకు నడుస్తుంటే మిగిలిన జీవాలు దానిని అనుసరించేవి. ఏ ఉపద్రవంగానీ, ఆపదగానీ వస్తే ఆ గరిశ్యా షాండ్‌కి ముందే తెలిసిపోయేది. లదణి హెూటో ఫెరలరే, అంగమన ఖోటో దికారోరా ఆ గరిశ్యా షాండ్ సేవాలాల్ మహారాజ్‌కి ఇలా విన్నవించుకుంటే 'వలస వెనకకు మళ్ళీంచుకో, ముందరా ఏదో ఆపద వస్తున్నట్టు సూచనలు వస్తున్నవి. ఈ ఆవుల మందకు, బంజారాలకు అవినాభావ సంబంధం ఉంది. రెంటిని విడదీసి చూడలేం. సేవాలాల్ మహారాజ్ అలా వలస వెళ్తు వెళ్తు తండాలనీ ఏకం చేస్తున్నాడు. ఆ తండా ప్రజలు జగదాంబ దేవి కంటే సేవాలాల్‌ని ఎక్కువగా మ్రొక్కడం, భక్తులు కావడం జరిగింది. ఇదీ చూసి జగదాంబ కోపగించి, సేవాలాల్ బ్రహ్మచారి దీక్ష భంగం కలిగించడానికి పెళ్ళి చేసుకోమంటుంది. అప్పుడు సేవాలాల్ 'నేను బ్రహ్మచారిని, నేను పెళ్ళి చేసుకోన'ని చెప్తాడు. 'స్వర్గంలో వెళ్ళి బ్రహ్మను అడుగుదా"మని జగదాంబ తీసుకువెళ్ళి, తనలో లీనం చేసుకుంటుంది. సంత్ సేవాలాల్ మహారాజ్ పౌర్యఘడ్‌లో సమాధి తీసుకుంటాడు. అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటీష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఈ బంజారాలు నడిచిన దారిలోనే, వారి ఎడ్లబడ్లు నడిచి చేసిన బాటలోనే ఈనాడు మనకు రవాణా మార్గం ఏర్పడిరదని చెప్పవచ్చు. పెద్దపెద్ద రహదారులు, రైల్వేలైన్లు కూడా ఏర్పడ్డాయని భావించవచ్చు. ఆ క్రమంలో బ్రిటీష్, ముస్లిం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమించింది. బంజారాలు మొఘల్ పాలకులకు తరువాత బ్రిటిష్ వారికి ఆయుధాలు, వస్తువులను సరఫరా చేశారు. వారు ఆవులు, ఎద్దులను బందోబస్తుగా ఆయుధాల రవాణాకు ఉపయోగించారు. వారు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించేవారు. అలా వారు సంచార జీవితాలను గడిపేవారు. నీటి వసతి, తమ ఆవులు, ఎద్దులను మేపడానికి సౌకర్యాలు ఉన్న అటవీ ప్రాంతాలలో వారు నివసించడం ప్రారంభించారు. సమూహంలో నాయకుడి (నాయక్) వద్ద అత్యధిక సంఖ్యలో ఆవులు, ఎద్దులు ఉండేవి.

# సూర్య భగవానుని జయంతి రథ సప్తమి

సూర్యగమనమే కాల వేగానికి ప్రమాణం. సూర్యుడు వేసే ప్రతి అడుగు కాల వేగానికి, కాల గమనానికి కొలబద్ద. ఈనాడు మనం లెక్కించే సెకన్లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలకు ఆధారం సూర్యుడే. కాలమే వేద స్వరూపం అంటుంది వేదం. కాలము,. దైవమూ కంటికి కనబడనివి. కాలానికి ప్రమాణమైన సూర్యుడు మన చర్మ చక్షువులకు కనిపిస్తాడు. అందుకే ఆయనకు ప్రత్యక్ష దైవంగా కొలువడం, ఆది నారాయణుడిగా ఆరా ఆరాధించడం సంప్రదాయ ఆచారంగా వస్తోంది.

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్
తమోఘ్నం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్...

ఎఱ్ఱని దాసాని పువ్వు రంగువంటి శరీర కాంతితో, ప్రకాశించే వాడూ, కశ్యపుని కుమారుడు, మహా కాంతివంతుడు, చీకటిని తొలగించే వాడు అయిన సూర్యునకు నమస్కారము, అని పురాణాలు ప్రవచిస్తాయి. నిత్యం కనిపించే సూర్యుడు ఒక్కడే అయినా, ఈ బ్రహ్మాండంలో యింకా 11 మంది సూర్యులు వున్నట్లు ఇటీవల శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే మన ప్రాచీన ఋషులు ఎప్పుడో ఈ ద్వాదశాదిత్యులను గుర్తించి పురాణాలలో పేర్కొన్నారు. వారు మిత్ర, రవి, సూర్య, భగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత, అర్క, భాస్కరులు. "మతం అని ఒకదానిని ఎంచుకోవలసి వస్తే, లోకానికి అంతటికీ వెలుగును ప్రసాదించే సూర్యుడిని దేవునిగా ఎంచు కుంటాను" అన్నాడు నిఖిల లోక విఖ్యాతుడైన నెపోలియన్ చక్రవర్తి. భారతావనిలో సూర్యారాధన ప్రాచీనమైనది. రుగ్వేదంలో సూర్యుని స్తుతితో పది రుక్కులు ఉన్నాయి. వేద మంత్రం గాయత్రి సూర్యపరమైనదే. వేదంలోని సూర్యస్తుతిలో సూర్యరథ, సూర్య గుర్రాల ప్రస్తావన ఉంది. సూర్యుడు ప్రత్యక్ష దైవం. అయినా ఆదిలో విగ్రహ పూజ, ఆలయాలు లేకుండేవి. నవగ్రహాలలో సూర్యపూజు ఉత్కృష్టమైనది. వేదా లలో సౌరసూక్తాలు, రామాయణంలో ఆదిత్య హృదయం భారత దేశంలో సూర్యపూజ పౌరాతనాన్ని స్పష్ట పరుస్తాయి. యాలెన్ అనే చరిత్రకారుని ప్రకారం ఆదిలో సూర్యుని రూపానికి ప్రతినిధిగా కిరణాలతో కూడిన బింబం పుట్టి, పూజార్హమైంది. ఆదిలో నాణాల మీద క్రీ.పూ.రెండు, ఒక వంద ఏళ్ళ మధ్య తొలుత కిరణాల బింబం కానవచ్చేది. పాంచాలంలోని రాజులైన సూర్యమిత్ర, భానుమిత్ర నామముల నాణేలపైన ఉండేవి. విగ్రహ రూపమిత్ర (సూర్య) పూజ పారశీకమున (ఇరేనియన్) ప్రారంభమైనట్లు కనిపిస్తుంది. సూర్యాలయాలు భారతావనికి శక నృపులతో వచ్చిన మగి పూజారుల భిక్ష. కృష్ణుని కుమారుడు సాంబుడు చంద్రబాగా (చీనాబ్) నదీ తీరాన సూర్య దేవాలయం నిర్మించాడని భవిష్యత్ పురాణ కథనం. నంబాపురం లేదా మూలాస్థానం (ముల్తాన్)లో ఒక సూర్యాలయం ఉందని హూయన్ త్సాంగ్ పేర్కొన్నాడు. ఒరిస్సా.లోని కోణార్కాలయం మగి బ్రాహ్మణ పూజారుల




ప్రాబల్యానికి ప్రతీకగా ఉంది. గుప్తుల పాలనానంతరం, హర్షవర్ధనుని కాలాన సూర్యారాధన పెరిగి ఆదిత్య భక్తులైన ఆయన తండ్రి తాతలకు ప్రభాకర ఆదిత్య వర్ధన నామాలున్నాయి.

హర్షుడు ఆదిత్య విగ్రహ పూజ చేశాడని చరిత్ర చెపుతున్నది. ఆ కాలపు నాటి మయూర కవి సంస్కృతంలో సూర్య శతకం వ్రాశాడు. సూర్య విగ్రహపూజ ఆరంభ తొలినాళ్ళలో ఆంధ్రదేశాన ఎక్కువగా సూర్యరథ పూజ జరుగు తుండేది. క్రీ.శ.మూడు, నాలుగు శతాబ్దులలో కృష్ణా, గోదావరీ మధ్య తీరాన్ని ఏలిన శాలంకాయనులు చిత్రరత స్వామి భక్తులు ఆరాధిత మూల విగ్రహం సూర్యునిదే అయినా చిత్ర రథ స్వామి అనే పేరు వ్యావహారిక మైంది. కవి మారన విరచిత మార్కండేయ పురాణంలో సూర్య స్తుతి రథపరంగా సాగింది. ఒక సూర్యుండు సమస్త జీవులకు తానొక్కొక్కడై తోచు" అంటాడు పోతనామాత్యుడు. మిత్ర, రవి, సూర్య భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత ఆర్క, భాస్కర నామాలతో ద్వాదశాత్మకుడని సూర్యోపాస కులు వర్ణిస్తారు. వివిధ నామాలన్నింటికీ మూలం రథరూప పూజ. రథ సప్తమి అందులోనుండే పుట్టింది. అదే సూర్య జయంతి, సకల చరాచర జీవరాసుల ప్రాణ ప్రదాతయైన సూర్య భగవానుని జయంతిని "సూర్య జయంతిగా, రథ సప్తమి"గా పేరెన్నికగన్న మాఘ శుక్ల పక్ష సప్తమి నాడు సూర్య రథాలు మళ్ళుతాయని, అవి ఉత్తర గతిని సూచిస్తా యని, ఈదినం సూర్య గ్రహణ తుల్యమైన పుణ్యకాలమని భక్తుల భావన.

నవ గ్రహాలలో సూర్య పూజు ప్రధానమైనందున అట్టి సూర్యుని కొలుచుట ఏడాదికోసారి మాత్రమే రథ సప్తమినాడే కావడం విశేషం. ఈశ్వరుడు మాఘ శుద్ధ సప్తమి నాడు సూర్యుడిని సృష్టించాడని పేర్కొం టారు. పంచాంగ కర్తలు ఈదినాన్నే 'సూర్య, జయంతి'గా, 'రథ సప్తమి'గా, 'మన్వాది'గా పేర్కొంటారు. రథ సప్తమిని రాజపుటానాలో సౌర సప్తమియని, వంగ దేశంలో భాస్కర సప్తమియని, కొన్ని చోట్ల జయంతి సప్తమి యని, మరికొన్ని చోట్ల మహా సప్తమియని అంటారు. సూర్యునికి వివస్వంతుడని పేరు. వివస్వంతుని కుమారుడు ఏడవ మనువైన వైవస్వతుడు. మన్వంతరానికి రథ సప్తమి మొదటి తిథి, వైవస్వత మన్వాది దినమై నందున పితృ దేవతలకు ప్రియకరమైనది. ఒకప్పుడు భారత దేశంలో వైవస్వత మన్వాది తిథి సంవత్సరాదిగా చెప్పబడి, ఉగాది పండగగా ఉండేదని భావించ బడుతున్నది. తెలుగుదేశం లోనూ రథసప్తమి నాడు అనేక స్త్రీల వ్రతాలు పట్టే ఆచారం ఉంది. సూర్య ఆరాధన ప్రధానంగా ఆచరించే ఈనాడు సూర్య రథాలు మళ్ళుతాయని, అవి ఉత్తర గతిని సూచిస్తాయని పురాణ కథనం. రథ సప్తమి నాడు సూర్య గ్రహణ తుల్యమైన పుణ్యకాలమని భావించే భక్తులు సూర్యోదయానికి పూర్వమే స్నానాదులు ఆచరించి, దానాదులు సూర్యోదయానంతరం చేయాలని ధర్మ సింధువు స్పష్ట పరుస్తున్నది. అతి పుణ్యప్రదమైన గ్రహణ కాలాలు వేయింటి ఫలితం ఒక్క రథ సప్తమికే ఉండగలదని మత గ్రంథాలు వివరిస్తున్నాయి.

# కుల నిర్మూలన సాధ్యమేనా!

ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. మూడు వేల ఏళ్ల కిందటి మనుస్మృతి మానసిక చట్టాల ఫలితంగా ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి, ఆ కులంలో చావాలి. ఇది మన భారతదేశంలో మాత్రమే ఉన్న ఒక దుర్మార్గపు మానసిక నిబంధన. చట్టాలు అందరికి తెలియదు. కానీ, మనుస్మృతి మానసిక చట్టాలు వేల ఏళ్లగా వంశపారంపర్యంగా అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టు నేతలు, నాస్తికవాదులు.. కుల నిర్మూలన కోసం అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు.కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశించుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉన్నది.




వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కు రాజ్యాంగబద్ధంగా కల్పించబడింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మల్లె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బుసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. 2017లో తెలుగు రాష్ట్రాలను కుదిపేసిన ఘటన గుర్తుండే ఉంటుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పెరుమాండ్ల ప్రణరు అనే దళిత యువకుడు అమృత అనే వైశ్య యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కోటి రూపాయల సుపారీ ఇచ్చి అమృత తండ్రి మారుతీరావు అత్యంత క్రూరంగా ప్రణరుని నరికి చంపించాడు. ఈ ఒక్క ఘటన చాలు కుల దురహంకారం ఎలా రాజ్యమేలుతుందో చెప్పడానికి. కానీ ఇలాంటి వాటిని ప్రోత్సహించి, కుల దురహంకార శక్తులను పంచన చేర్చుకునే మతోన్మాద శక్తులు కూడా మన మధ్యలోనే ఉన్నాయన్న సంగతి మరవరాదు. బజరంగ్‌దళ్, విహెచ్‌పి, ఎబివిపికి చెందిన మనువాద మతోన్మాదులు ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం రోజున, పార్కుల దగ్గర మారణాయుధాలతో, కర్రలతో దాడులకు దిగుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. సమాజ అభ్యుదయాన్ని సహించలేని తిరోగమన శక్తులకు బుద్ధి చెప్పడానికి, ప్రేమికుల రోజున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) వంటి సంస్థలు అభ్యుదయకరమైన దంపతులను అభినందిస్తూ సభలు నిర్వహిస్తున్నది. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.


# ఒకే గ్రామంలో ఐదుగురికి ప్రభుత్వ ఉద్యోగాలు - ప్రశంసిస్తున్న గ్రామస్తులు











**వాస్తవ నేస్తం,ముధోల్:** కుభీర్ మండలంలోని నిగ్వా గ్రామానికి చెందిన ఐదుగురు ప్రభుత్వ కొలువులు సాధించడంతో గ్రామస్తులు పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయుల పోస్టులు, పోలీస్ ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా టాపర్ గా కూడ నిగ్వా గ్రామానికి చెందిన కుంటాల రవీందర్ (లైబ్రేరియన్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతులు మీదుగా అవార్డ్ అందుకున్నాడు. అదే విధంగా జాడే కాంతబాయి (పిజిటి హిందీ), నక్కొల్ల కల్యాణి (పిజిటి ఇంగ్లీష్), జాడే స్రవంతి (ఏఆర్ కానిస్టేబుల్), ముల్క సాయి ప్రసాద్ ( ఫైర్ కానిస్టేబుల్) ఇలా మొత్తం ఒకే గ్రామానికి ఐదు ఉద్యోగాలు రావడం మా గ్రామానికి గొప్ప గర్వకారణమని గ్రామ పెద్దలు ఉద్యోగాలు పొందిన వారిని ప్రశంసిస్తున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నిగ్వా గ్రామంతో పాటు జిల్లా పేరు నిలపెట్టరు అని చెప్పవచ్చు.

# వైరా నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వాస్తవ నేస్తం,వైరా:** సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లోకి నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వాయర్ సాగు నీటితో పాటుగా తాగునీటికి కూడా వినియోగిస్తున్నారు రిజర్వాయర్లు 18 అడుగులు మేర నీరు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కుడి ఎడమ కాలువలకు అవసరమైన గైడ్వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వైరా ప్రాంత రైతులను ఆదుకోవాలని విన్నవించారు -కొణిజర్ల ఏన్కూరు మండలాల నుండి సాగర్ మేజర్ కాలువ ప్రవహిస్తుంది కానీ ఈ మండలాలకు సాగునీరు అందులో లేదు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ రెండు మండలాలకు సాగునీటిని అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు -నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి గిరిజన గ్రామాలకు ప్రధానంగా ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రైతుల పంట పొలాల్లో బోర్లు వేసిబోర్లు , విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని -ఐటీడీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు. జూలూరుపాడు మండలంలో 18 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు కానీ సిబ్బందిని కూడా నియమించారు ఎటువంటి వైద్య సేవలు అందడం లేదు గిరిజన ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న కారేపల్లి మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి, షాప్ నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు -వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే అటు అన్ని గిరిజన గ్రామాలకు వైద్య సేవలు అందుతాయని అంతేకాకుండా -నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల తో పాటుగా, ఇంటర్నేషనల్ పాఠశాల, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ :** వేసవి మొదలుకాక ముందే తెలంగాణలో భానుడు ప్రతాపం చూపుతున్నాడు. పగటి పూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉదయం, రాత్రి సమయాల్లో చలి తీవ్రత కొనసాగుతుండగా... మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత పెరుగుతుంది. బుధవారం నుంచి ఎండల ప్రభావం పెరిగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. రేపటి నుంచి రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు 35-38 డిగ్రీల మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. వచ్చే వారం రోజుల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరి 17 నుంచి 22 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేడి గాలులు విస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్(ఊఎటవతీజీఎజీట)లో 36- 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. గత ఏడాది ఎండలు దెబ్బ భాగ్యనగర్ వాసులు అల్లాడిపోయారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఎండలు మండిపోయాయి. ఇదే తరహా ఈ ఏడాది ఎండల తీవ్రత ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఫిబ్రవరి చివరి వారంలో ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి. ఉక్కపోత మొదలవుతుంది. మార్చి నెల ప్రారంభం నుంచి ఎండల తీవ్రత పెరుగుతూ... ఏప్రిల్, మే నెల భానుడు ప్రతాపం చూపుతాడు. అయితే ఈఏడాది సూర్యుడు కాస్త ముందుగానే చెమటలు పట్టిస్తున్నాడు. తెలంగాణలో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గత వారం రోజుల్లో పలు జిల్లాల్లో సాధారణం కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతల పెరుగుదలలో ఇదే గరిష్ఠమని వెదర్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలో ఆదిలాబాద్‌లో 31.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావాల్సి ఉండగా, గత వారంలో 36 డిగ్రీలుగా ఉష్టోగ్రతలు చేరాయి. ఖమ్మంలో సైతం 35 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. హైదరాబాద్‌లో కూడా ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్ లో సాధారణం కంటే 3.7 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి.ఏపీలోనూ భానుడు ప్రతాపం చూపుతున్నాడు. క్రమేపీ ఎండలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పగటిపూట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇవి సాధారణం కంటే 3 నుంచి 4.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నట్లు పేర్కొంది. రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, కడప జిల్లాల్లో ఇప్పటికే 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఫిబ్రవరి నెలలో సాధారణ ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు నమోదు అవుతాయి. కానీ గత వారం రోజులుగా ఈ ఉష్ణోగ్రతలను మించి ఎండ తీవ్రత కనిపిస్తోంది. ఈ ఏడాది కూడా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణశాఖ అంచనా వేస్తుంది. ఏపీలో ఫిబ్రవరి మూడో వారం నుంచి ఎండల తీవ్రత పెరుగుతుందని అధికారులు భావిస్తు?న్నారు. ఎండల తీవ్రతతో పాటు వడగాల్పులు ప్రభావం కూడా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో బలంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.

## ఆపరేషన్ లేకుండా నయం చేసిన ఆయుర్వేదం

**న్యూఢిల్లీ :** ప్రపంచంలో అల్లోపతి వైద్యం అందుబాటులోకి రాక ముందే.. మన సుశ్రుడు, చరకుడు వైద్యం చేయడంలో దిట్ట అని చెబుతారు. ఆయుర్వేదం, హోమియో పతి వైద్యం ప్రకృతిలో ఒక భాగమని.. ఎటువంటి వ్యాధులనైనా నియమానుసారం చేస్తే ఫలితం దక్కుతుందని కొందరు చెబుతారు. ఆయుర్వేద, సిద్ధ వైద్యాన్ని మనం నిర్లక్ష్యం చేసినా చైనా, జపాన్ వంటి దేశాలు అక్కున చేర్చుకున్నాయి. ఆదరిస్తున్నాయి కూడా.. తాజాగా మన దేశంలో గుండె మళ్ళీ పని చేయాలంటే ఆపరేషన్ తప్పని సరి అని చెప్పిన వ్యక్తికీ ఆయుర్వేద వైద్యంతో నయం చేశారు.నవంబర్ 2022లో గుండెపోటుకు గురైన ఢిల్లీకి చెందిన 50 ఏళ్ల వ్యక్తి అవధేష్ కుమార్ కు 95 శాతం హార్ట్ బ్లాకేజీగా గుర్తించారు వైద్యులు. ఆపరేషన్ తప్పని సరి అని చెప్పారు. అయితే ఆటోడ్రైవర్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆయుర్వేద వైద్యం వైపు దృష్టి సారించాడు. ఆల్-ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (ఏఐఐఏ) వారిని ఆశ్రయించాడు. సెగ్మెంట్ 6లో నాన్-కాల్సిఫైడ్ ప్లేక్‌ని చూపించిన ఎడమ జఠరిక అవరోహణ ధమని చికిత్సని తీసుకున్నాడు. ఇప్పుడు అతని బ్లాక్స్ అన్ని క్లియర్ అయినట్లు గుండె మళ్ళీ సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకున్నట్లు నిర్ధారణ అయింది. వివరాల్లోకి వెళ్తే..ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ప్రకారం.. 50 ఏళ్ల వ్యక్తి నాలుగు నెలల పాటు ఆయుర్వేద చికిత్స తీసుకుని గుండె సంబంధిత వ్యాధి నుండి పూర్తిగా కోలుకున్నాడు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి
### ఈ నెల 20న బీజేపీ నాయకుల బస్సు యాత్ర



**వాస్తవ నేస్తం,ముధోల్:** మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ నెల 20 తేది రోజున రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బస్సు యాత్ర బాసర సరస్వతి అమ్మవారి దర్శించుకుని ప్రారంభించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమర్ రెడ్డి తెలిపారు. బస్సుయాత్ర భాగంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఇంఛార్జి పల్లె గంగారెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి అయ్యన్నగరి భూమయ్య, జిల్లా కార్యదర్శి శ్యామ రాజేశ్వర రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తాడేవర్ సాయినాథ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పుట్నల సాయినాథ్, పటేల్, భైంసా కౌన్సిలర్ గాలి రవి, నాయకులు దిలీప్, బాసర మాజీ సర్పంచి సతీశ్వర్ రావు, బాసర మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్, మోకెడి శంకర్, సుద్దాల సాయిబాబా, సిహెచ్ సాయినాథ్, బిద్దుర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్యంపై అవగాహన



**వాస్తవ నేస్తం,ముథోల్:** మండలం చించాల గ్రామంలో శుక్రవారం మొక్కజొన్న ఎరువులో యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ముథోల్ ఏరువాక కేంద్రంకు చెందిన సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయకుమార్, డా.కార్తీక్ లు క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. అధిక ఎరువుల వలన కలిగే నష్టాలు సరైన సమయంలో చేపట్టే సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. రైతులు శివాజీ, ముత్యం, శివురాం, భూషణ్, సాయినాథ్ పాల్గొన్నారు.

## జరశంకర్ ఆలయంలో చోరీ



**వాస్తవ నేస్తం,ముథోల్:** మండల కేంద్రంలోని జరశంకర్ ఆలయంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ గేటు తాళం పగలగొట్టి ఆలయంలోని హుండీ తాళాలు ధ్వంసం చేసి హుండీలోని నగదును దొంగిలించారు. సంఘటన స్థలానికి ఎస్సై సాయి కిరణ్ చేరుకొని పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

## ఈటెల మౌనం వ్యూహం ఏమిటో...

**కరీంనగర్ :** బీజేపీలో సీనియర్ నేత ఈటల రాజేందర్ పై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. మల్కాజిగిరి పార్లమెంట్ టిక్కెట్ కోసం ఆయన పట్టుబడుతున్నారని ఇవ్వకపోతే పార్టీకి గుడ్ బై చెప్పడానికి కూడా రెడీగా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్, గజ్వేల్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం మొదలైంది. దీంతో ఈటెల రాజేందర్ దేశంలోనే అతి పెద్ద మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంపై గురిపెట్టారని తెలుస్తోంది. మరోవైపు ఈటలతో పాటు బీజేపీ నుంచి ఆ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేయాలని నేతలు క్యూ కడుతున్నారు. అయితే నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో బీజేపీ అధిష్టానం అభ్యర్థి ఎంపికపై సీనియర్ నేత పైడి రాకేష్ రెడ్డికి పార్లమెంట్ ఇన్చార్జి బాధ్యతలు ఇది వరకే అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన ఈటల.. తీవ్ర పోటీ ఉన్న ఈ మల్కాజిగిరి పార్లమెంట్ పైనే గురిపెట్టడంతో పార్టీలోని ఇతర ఆశావాహులకు నచ్చడం లేదు. అధిష్టానం ఈ పార్లమెంట్‌లో గెలవాలని భావించి.. ఫోకస్ పెంచింది. ఈ అక్కడే పోటీ చేసేందుకు నేతలు క్యూ కడుతున్నారు. రెండు చోట్ల ఓడిపోయిన ఈటల ఈ స్థానం కాకుండా మెదక్ ఇతర స్థానాల్లో పోటీ చేయాలని ఆయకు పార్టీ నేతలు సంకేతాలు పంపుతున్నట్లు సమాచారం.ఈటల రాజేందర్ మాత్రం ఇవేవి పట్టించుకోకుండా మల్కాజ్‌గిరిలో ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కార్యక్రమాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ అధిష్టానానికి సంకేతాన్ని పంపుతున్నారు. ముఖ్యంగా యువతను ఆకట్టుకునేందుకు ఆయన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

# స్థానిక వార్తలు



# ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహనే లక్ష్యం - కలెక్టర్ వల్లూరి క్రాంతి






**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహనే లక్ష్యంగా 100 శాతం పోలింగ్ నమోదు అయ్యేలా అధికారులందరు కృషి చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. ఐదు పార్లమెంట్ స్థానాలకు సంబంధించి జిల్లాలో పోలింగ్ జరగనుందని, వివిధ శాఖలకు చెందిన అధికారులకు వర్క్ అసైన్ చేస్తూ, తమకు కేటాయించిన వర్క్ ను సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే ఎన్నికల ప్రక్రియా సాఫీగా సాగుతుందని అన్నారు. గత ఎన్నికలలో ఎదురైన సమస్యల పట్ల దృష్టి సారించి, వాటిని అధిగమించాలని సూచించారు. ప్రతి సెంటర్ నందు వీల్ చైర్, అవసరాన్ని బట్టి బ్రెయిలీ బాలెట్ పేపర్స్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 9 చెక్ పోస్ట్ లు ఉన్నాయని, అవసరాన్ని బట్టి మరిన్ని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లా నలుమూలల సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, అక్రమ డబ్బు, మద్యం రావాణాను నివారించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలని, ఎవరు కూడా ఇతర పార్టీలను గాని వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని అన్నారు. జిల్లా ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా తమ యొక్క విలువైన ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. ఎవరైనా ఎన్నికలకు సంబంధించి తప్పుడు సమాచారన్ని సోషల్ మీడియాలో గ్రూప్ లలో పోస్ట్ చేసినటలైతే ఎలక్షన్ నియమాల్ని ఉల్లంగించినట్లు అవుతుంది. కావున ఎవరు కూడా అబద్దపు ప్రచారాలు చేయవద్దని, సోషల్ మీడియాలో ఫార్వర్డ్ మెసేజ్ల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. ఏవైనా తప్పుడు సమాచారాలు గ్రూపులలో స్ప్రెడ్ అయినట్లయితే ఆ గ్రూపుల యొక్క అడ్మిన్ లపై చట్టరిత్య కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, కామరెడ్డి అదనపు కలెక్టర్ మనుచౌదరి, అదనపు.%ఎ% ఎస్పి సంజీవ రావ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన అమన్ ఫౌండేషన్ సభ్యులు



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఖమర్ హైమద్ ను అమన్ ఫౌండేషన్ అధ్యక్షుడు అర్ఫత్ ఖాన్, ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పట్టణ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కలీం,రాహుల్ గజ్భారే, అజీమ్, పరమేశ్వర్, తదితరులు ఉన్నారు.

## కోదాడ పుర బడ్జెట్ 37.40 కోట్లు




**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి అనుగుణంగా బడ్జెట్ ను రూపొందించినట్లు కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. గురువారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో కోదాడ పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరానికి గాను అంచనా వివరాలను తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా ఆదాయం 37.40 కోట్లుగా, వ్యయం కూడా 37.40 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. దీనిలో హరితహారానికి 2.42 కోట్లుగా, అభివృద్ధి పనులకు 17.55 కోట్లు , పారిశుద్యానికి 2.68 కోట్లు, విద్యుత్ బిల్లుల చెల్లింపుకు 95 లక్షలు, సిబ్బంది జీతభత్యాలకు 6.35 కోట్ల రూపాయలతో అంచనాలను రూపొందించారు. దీంతోపాటు గత ఆర్థిక సంవత్సరం 2023 24 లో ఆదాయం 36.30 కోట్లుగా, వ్యయం 36.30 కోట్లుగా సవరించి ఆమోదించారు. మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం కమిషనర్‌గా ఉమా పదవి బాధ్యతలు స్వీకరణ



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పురపాలక సంఘం నూతన కమిషనర్ గా ఉమా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి బదిలీపై జహీరాబాద్ వెళ్లగా, హైదరాబాద్ జిఎస్ఎంసి నుండి సదాశివపేట పురపాలక సంఘం కు ఉమా కమిషనర్ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నెలకొన్న సమస్యలను తీరుస్తానని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాలను పరిశీలన



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేటలో తిరిగి ప్రారంభమైన అయిన సీసీఐ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించాలని కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు ఏసోబు, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## పాలమూరులో యాత్రల జోరు

**మహబూబ్‌నగర్ :** పాలమూరులో రాజకీయ నాయకుల యాత్రల జోరు కొనసాగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రధాన పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. షెడ్యూల్ కంటే ముందే విజయా వకాశాలు మెరుగుపరుచుకునేందుకు పార్టీలు ముందస్తు ప్రచారాలు మొదలుపెట్టేశాయి. ముఖ్యంగా యాత్రల పేరుతో పొలిటికల్ హీట్ పెంచుతూ ఎన్నికల వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నారు పార్టీ నేతలు. ఉమ్మడి జిల్లాలో ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు ప్రచార ముందస్తు ప్రణాళికల్లో నిమగ్నమయ్యాయి.

# దేశ సంపదను పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్‌లి




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలు విడనాడాలని, దేశ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు కార్యక్రమంలో భాగంగా సదాశివపేటలో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా సుభాష్ రోడ్ గాంధీచౌక్, శాస్త్రి రోడ్డు మీద బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, మున్సిపల్ వివోఏలు ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ ఆటో డ్రైవర్స్ సమ్మెలో నిర్వహించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా కార్మిక రైతు కూలీల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. అనేక సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారుచేస్తుంది అని అన్నారు. దేశ సంపద సృష్టించే కార్మిక వర్గం రైతాంగం వారి గురించి ఆలోచన చేయడం లేదు దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడుదారులకు దారాదత్తం చేస్తుందన్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో 19.50 లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చిందన్నారు. ప్రపంచంలోని 125 దేశాలలో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉందన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా ఇంకా ఆకలి కేకలతో వెనుకంజులో ఉండడం అంటే కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అయిన విషయం అన్నారు. మరొకవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం బడా పెట్టుబడుదాలకు దారా దత్తం చేస్తున్నారు తక్షణమే కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు. లేనియెడల సరియైన సమయంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధు కార్యక్రమం సదాశివపేటలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింలు, రాజు, కృష్ణమూర్తి, మల్లేశం, శ్రీనివాస్, సంజీవులు, రవికుమార్, నాగరాజ్, అంజయ్య, మల్లేష్, అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, మున్సిపల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కర



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలో చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా చిట్యాల ఐలమ్మ మనుమడు చిట్యాల రామ చంద్రయ్య, తెలంగానా రజక సంఘం సమన్వయ కమిటీ ఛైర్మన్ బసవ రాజ్ శంకర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బసవ రాజ్ శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర రాజధానిలో ఐలమ్మ ఆత్మ గౌరవ భవనంతో పాటు టాంక్ బండ్ పై ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కై కృషి చేస్తానని, రజకుల అభివృద్ధి కోసం బీసీ సంక్షేమం మంత్రి తో కల్సి 1000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపుకోసం పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట పోశెట్టి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఐలమ్మ విక్రమ్ విగ్రహం ఉన్న ప్రాంతాన్ని ఐలమ్మ చౌక్ గా నామకరణం, చేయాలనీ కోరారు. ఈ కార్యాక్రమంతో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు రజక సంఘం నాయకులు, బుమన్న, లస్మన్న, గంగా ధర, హరీశ్, మోహన్, బోజరం, మహి ళలు, ఐలమ్మ ముని మనమ రాలు, చిట్యాల శ్వేత, సంపత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ రాథోడ్ కి ఘన సన్మానం



**వాస్తవ నేస్తం,బోనకల్:** తెలంగాణ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్ యూనియన్ కు జరిగిన ఎన్నికల్లో బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ పృధ్వీరాజ్ ప్యానెల్ నుంచి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి ప్యానెల్ లో తన సమీప ప్రత్యర్థి ప్యానెల్ సభ్యులపై 394 అత్యధిక ఓట్లు సాధించి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ రాథోడ్ ను శుక్రవారం తన నివాసంలో బోనకల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ.. తమ ప్రాంతవాసి రాథోడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని భవిష్యత్తులో ఈ మండల కేంద్రానికి సంబంధించి నటనపై ఆసక్తి ఉన్న యువతకు రాథోడ్ ద్వారా అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. పృథ్వీ రాజ్ ప్యానెల్ ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ఆర్టిస్టులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో టీవీ మూవీ ఆర్టిస్ట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు, ట్రేజరర్ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, సహాయ కార్యదర్శి మందా సత్యానందం, ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ పెంట్ సాహెబ్, మరస్కట్ల సంజీవరావు, నాగటి రాజశేఖర్, మాగి ముఖేష్, తగరం రమేష్, తదతరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** ఈనెల 20న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తూములూరి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వము ద్వారా జర్నలిస్టు సమస్యలను సాధించేందుకు ఈ సమావేశం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, కోదాడ ఎమ్మెల్యే నలమద ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోళ్ళ నరేష్ కుమార్, ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీముద్దీన్, ధరావత్ రవి, తునగర్ సైదులు, బానోతు వీరన్న, గోపతి వినోద్, గోళ్ళ ఉపేందర్ రావు, భూక్య రవీంద్ర నాయక్, వీరబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లో శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాలు అందజేత



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కేపీహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు శుక్రవారం 3వ ఫేస్ లోని మహిళా మండలి భవనం లో ఖార్డ్ సంస్థ వారు నిర్వహిస్తున్న మహిళల స్వయం సమృద్ధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు మిషన్లో శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో, ఖార్డు స్వచ్ఛంద సంస్థ వారు నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలన్న సంకల్పంతో వారికి తగిన శిక్షణ ఇప్పించి ఉపాధి మార్గం చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇటువంటి మంచి కార్యక్రమాలను మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖార్డు సంస్థ నిర్వాహకురాలు మంజుల, మహిళలు పాల్గొన్నారు.

## యూజీడి నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 124-డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 1 లో గతంలో మంజూరై పెండింగ్ వర్క్స్ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని కాలనీ అసోసియేషన్ వారికి సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రాందాస్ గౌడ్, జూపల్లి జనార్ధన్ రావు, జీవన్ రెడ్డి, ఇశ్రాయిల్ పాస్టర్, నరసింహులు, జంగా రెడ్డి, రాము రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్ లో శుక్రవారం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ నూతనంగా ఏర్పాటు చేసిన మసీహా క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్దర్ నగర్ లో డాక్టర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో మసీహ క్లినిక్ ప్రారంభించుకోవడం జరిగిందని, సబ్దర్ నగర్, పరిసర ప్రాంతాల్లో ఎక్కువ శాతం పేద మధ్యతరగతి ప్రజలు నివసిస్తారని వారికి మెరుగైన వైద్యం మసీహ క్లినిక్ వారు అందించాలని డాక్టర్ ఇబ్రహీం వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ, అబ్దుల్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె విజయవంతం



**వాస్తవ నేస్తం,భీంపూర్:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త కార్మికుల సమ్మె లో భాగంగా శుక్రవారం భీంపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ అద్వరియంలో గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు..దుకాణదారులు స్వచందంగ బంద్ పాటించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్ ఎన్ఇపి చట్టం మరియు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని..కనీస వేతనం రూ.26000 లు గా నిర్ణయించాలని,వీటితో పాటు వివిధ డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో ఐకేపీ మండల అధ్యక్షులు అరుణ్, జీపి కార్మికుల మండల అధ్యక్షులు ఇంద్రజ్, లాస్మన్నా,రాజు, మీరా బాయి,తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి సూర్యుడికి ప్రత్యేక పూజలు





**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘమాస శుక్లపక్ష సప్తమి నాడు పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునారు. మాఘ శుక్ర సప్తమి నుంచి సూర్య కిరణాలు తీవ్రత పెరగడం వల్ల వాతావరణ మార్పులు సంభవిస్తాయి. భక్తులు జిల్లేడు ఆకులతో స్నానం చేసి ఔషధ గుణాలు వాతావరణ మార్పుల వల్ల వచ్చే చర్మ వ్యాధులు అనారోగ్యాల నుంచి రక్షిస్తాయని నమ్మకం జిల్లేడు ఆకులు సూర్యుడికి ఎంత ప్రీతికరమైన వీటిని అర్క్ పత్రాలను కూడా అంటారు. రథసప్తమి పవిత్రమైందని కాబట్టి సంక్రాంతి మూడు రోజులు గోమయంతో చేసిన గొబ్బెమ్మలపైన గోక్షరంతో చేసిన పరమాన్నం నవేద్యాన్ని సూర్యభగవాన్ నునికి సమర్పించారు. ఫలితంగా ఆయన సంతృప్తి చెందుతాడనిభక్తులు నమ్మకం రథసప్తమి శిశిర రుతువులో వస్తుందని శిశిర్యానికి ముందు హేమంత్ రుతువులు చలి తీవ్రత ఎక్కువ ఉంటుంది. శుక్రవారం భక్తులు ప్రతి ఒక్కరు తెల్లవారుజామునే మేల్కొని శిరస్సు భుజాలపై జిల్లేడు ఆకులు ఉంచుకొని సప్త సప్త మహాసప్త సప్త దీప వసుంధర సప్తర్క రమాధార సప్తమి శ్లోకాన్ని పటిస్తూ తన స్థానం చేశారు. రథసప్తమి రోజు సూర్యుని ఆరాధించారు. సంక్రాంతి తర్వాత వచ్చే మొదటి పండుగ ఇదే రథసప్తమి నాడు ముంగిట్లో రథం ముగ్గులు వేసి తీర్చిదిద్దారు ఉదయాన్నే మహిళలు ఇంటిలిపాది స్థానాలు చేసి సూర్యుని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. గాయత్రి జపం ఆదిత్య హృదయం సూర్యాష్టకం సూర్య సహస్రలాంటి స్తోత్రాన్ని పట్టించి పూజలు నిర్వహించారు. సూర్యుని పూజించడం వల్ల జ్ఞానం సిద్ధిస్తుందని కృష్ణయ్య జురువేదం కూడా వివరిస్తుందని ఆదిత్య రూపంలో వాత పిత్త రోగాలని సర్వ శాస్త్ర బాధలు సుఖ ప్రసవాన్ని ఇస్తాయని కూడా పురాణాల ప్రకారం పూజించారు. అనంతరం సూర్య నమస్కారాలు యోగాసను ప్రాణయామం మంత్రం చక్ర ధాన్యం చేసి సంపూర్ణ సాధన సూర్య నమస్కారాలకు బ్రహ్మ ముహూర్తము లేచి వేకుజాము నే ఫలితం ఉంటుందని మీరు నమ్మకం వైరా లోని అన్ని దేవాలయాల్లో భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు తెల్లవారుజాము నుండే భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించి ప్రసాదములు స్వీకరించారు.

## 19వ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ట



**వాస్తవ నేస్తం,వైరా:** మండల కేంద్రంలో ఈనెల 19వ తారీఖున శ్రీ అభయాంజనేయ విజయ శతలమహా చక్ర బొడ్రాయి ముత్యాలంబ తత్ పరివార దేవత ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు చింత నిప్పు మురళీధర్ రావు కొల్లి వెంకటేశ్వరరావు కొల్లి హనుమంతరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయాన్ని పునర్మినిస్తున్నామని గ్రామంలో ఉన్న రైతులందరూ కలిసి చందాల రూపంలో దాదాపు కోటి రూపాయలు వ్యయంతో దేవాలయాన్ని నిర్మిస్తున్నారు ఇట్టి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమం త్రిశాధిక ప్రతిష్టాపన చార్య బ్రహ్మశ్రీ ఇంగువ రాజ్యశ్రీ శర్మ సిద్ధాంతి ఆచార త్వమున వేద విధిని వారిచే ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని గ్రామ పురోహితులు గ్రామస్తులు సహాయ సహకారాలతో నిర్మిస్తున్నామని ఇట్టి కార్యక్రమంలో భక్తులు తమ శక్తి కొలది ధన ధాన్య వస్తు సేవా రూపేణ సహాయమందించి స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని తెలిపారు అదేవిధంగా ప్రతిష్ట కార్యక్రమం రోజున 19 తారీకు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నారాయణ సేవ నిర్వహిస్తున్నామని కమిటీ వారు తెలిపారు కావున చుట్టుపక్కల ఉన్న గ్రామ స్తులుభక్తులందరూ అన్నప్రసాధి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని చేశారు.

## వాటర్ ప్లాంట్ పనులకు శంకు స్థాపన



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద నూతనంగా ఎర్పాటు చేయనున్న వాటర్ ప్లేట్ కొరకు బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ నాయకులు పైడి ఎల్లారెడ్డి శంకుస్థన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని తెలుపుతూ కార్యకర్తలు ఎవరికి టికెట్ వచ్చిన అందరం కలిసికట్టుగా బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కాపు గాండ్ల శ్రీనివాస్, నవీన్, జగదీష్, శ్యామ్, శివ శంకర్, శివ సాయిలు, అశోక్, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సరుకులు పంపిణీ



**వాస్తవ నేస్తం,వైరా:** దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి వారి యొక్క అవసరాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ వైరా వివిధ రకాలైన సేవలు అందించడం లో ముందుంటుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. తాటిపూడి గ్రామం నందు ఎస్సీ కాలనీ లో నివాసముంటు ప్రైవేటు ఉద్యోగిగా జీవనం సాగిస్తున్న కాంపల్లి రాములుకు నెల రోజుల క్రితం పక్షవాతమునకు గురైన నాటినుండి ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా వారికి అవసరమైన నిత్యవసర సరుకులను రథసప్తమి పండుగ పురస్కరించుకొని కొణతాలపల్లి వేణు రజినీ ఆర్థిక సహకారంతో అందజేసారు. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ విల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, తాడికొండ రాము, పెనుగొండ రిషి వర్మ, తాటిపూడి గ్రామస్తులు తాత నిర్మల, జవ్వాజి నగేష్ తదితరులు పాల్గొనినారు.

# వైరాలో భారత్ బంద్ సంపూర్ణం



**వాస్తవ నేస్తం,వైరా:** కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసిస్తూ ఈరోజు దేశవ్యాప్త గాఅన్ని రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు కార్మిక కర్షక యూనియన్లు రైతు కూలీ సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు వైరాలో భారత్ బంద్ పిలుపునిచ్చారు ఈ బంద్ సందర్భంగా వైరా పట్టణంలో సిపిఐ ఏఐటియుసి సిపిఎం సిఐటియు సిపిఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన ఆటో ర్యాలీ నిర్వహించినారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్ర బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి కేంద్రంలో పరిపాలన చేస్తూ రైతులకు సామాన్య ప్రజలకు కార్మిక వర్గాలకు పూర్తిగా అన్యాయం చేస్తూ పెద్ద కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మత ఉద్దేశాలను రేకేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు సిపిఎంరైతు సంఘం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు ,సిపిఐఎంఎల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల అర్జున్, రావు సిపిఎం మండల కార్యదర్శి, తోట నాగేశ్వరరావు ,సుంకర సుధాకర్, గుడిమెట్ల రజిత, ఐ హేట్ యు నాయకులు ఏఐటీయూసీ నాయకులు గారపాటి అశోక్ ముత్తయ్య, రాంబాబు ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వి ఆంధ్ర, టి రాంబాబు ,ఎస్.కె హుస్సేన్, జాన్మియా, నవీన్, ఉపేంద్ర, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, గోపి, బాబురావు, బాబు రాజు, ఎండి పాషా, శ్రీను మున్సిపల్ వర్కర్స్ యూనియన్, రాయపూడి శ్రీనివాసరావు, లక్ష్మయ్య, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# ఆ స్టార్ హీరోయిన్ గర్భవతి?



కియారా అద్వానీ గురించి బాలీవుడ్ ఫిల్మ్ సర్కిల్స్ లో ఓ వార్త ఇప్పుడు తెగ వినిపిస్తోంది. 'కియారా అద్వానీ' గర్భవతి అని మళ్ళీ పుకార్లు పుట్టించారు. ఆన్ స్క్రీన్ రొమాన్స్ తో మతి పోగొట్టిన 'సిద్దార్థ్ మల్హోత్రా - కియారా అద్వానీ'లు గత ఏడాది ఫిబ్రవరి నెలలో వివాహ బంధంతో ఒక్కటి అయిన సంగతి తెలిసిందే. వీరి పెళ్లి జరిగిన దగ్గర నుంచి.. కియారా అద్వానీ తల్లి కాబోతుంది అంటూ ఎప్పటికప్పుడు రూమర్స్ షికార్లు చేస్తూనే ఉన్నాయి. ఇదే క్రమంలో కియారా అద్వానీ ప్రెగ్నెంట్ అయింది అంటూ వార్తలు వండి వార్చారు. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్ ఇదే. కియారా అద్వానీ గర్భవతి అయ్యింది చెప్పడానికి ఓ చిన్న లాజిక్ కూడా చెబుతోంది బాలీవుడ్ మీడియా. రీసెంట్ గా కియారా అద్వానీ ఒక పోస్ట్ పెట్టిందట. అందులో ఆమె కాస్త లావుగా కనిపించిందని.. ఆ తర్వాత కొన్ని రోజులకు మరో వీడియో పెట్టిందని.. అందులో కియారా అద్వానీ లూజ్ గా ఉండే సల్వార్ డ్రెస్ వేసుకుంది అని, పైగా కియారా అద్వానీ నడక కూడా చాలా నెమ్మదిగా ఉందని, ఈ రెండు వీడియోల ఆధారంగా కియారా అద్వానీ ప్రెగ్నెంట్ అయిందంటూ బాలీవుడ్ మీడియా కథనాలు వండివార్చేస్తోంది. అసలు ఇలాంటి విషయాలు దాచిపెడితే దాగేవి కావు. కాబట్టి కచ్చితంగా త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ రావడం గ్యారెంటీ. పైగా సోషల్ మీడియాలో యమ యాక్టివ్ గా ఉండే కియారా అద్వానీ ఇలాంటి విషయాల్ని షేర్ చేయడానికి అస్సలు మొహమాటపడదు. అయినా కియారా అద్వానీ తల్లి కాబోతుంది అంటూ గతంలోనే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. ఐతే, అప్పుడు ఈ వార్తలు పూర్తిగా గాసిప్ రాయుళ్లు చేసిన బాగోతం అంటూ కియారా అద్వానీ సీరియస్ అయింది. మరి ఇప్పుడు కియారా అద్వానీ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.




# మళ్ళీ తన ట్రాక్ లోకి వచ్చిన అల్లరోడు..

## 'ఆ ఒక్కటీ అడక్కు' గ్లింప్స్ రిలీజ్

'ఆ ఒక్కటీ అడక్కు' నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ హీరోగా వచ్చిన ఈ చిత్రం ఎంతపెద్ద బ్లాక్ బస్టర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 1992లో ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెటైరికల్ కామెడీగా మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడు ఇదే టైటిల్‌తో మరో సినిమా రాబోతుంది. ఈవీవీ తనయుడు, టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ సినిమాకు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా.. ఫరియా అబ్దుల్లా కథనాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి మేకర్స్ తాజాగా టైటిల్ గ్లింప్స్ విడుదల చేశారు. ”పెద్దోడా బయట వాళ్లందరికీ ఏం చెబుతావురా అంటూ వీడియో మొదలైంది.. 'గణ పెళ్ళెప్పుడు', 'గణ కళ్యాణం ఎప్పో', 'గణ షాదీ కబ్ కరోగి' అంటూ పాన్ ఇండియా డైలాగ్స్‌తో ఈ గ్లింప్స్ సాగింది. ఇక గ్లింప్స్ చూస్తే.. ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక అల్లరి నరేష్ మళ్లీ తన పాత ఫార్ములాతో హిట్ కొట్టేలా ఉన్నట్లు కనిపిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రచయిత %--% అబ్బూరి రవి, ఎడిటర్ %--% చోటా కె ప్రసాద్, డోప్ %--% సూర్య, సంగీత దర్శకుడు %--% గోపీ సుందర్, ఆర్ట్ డైరెక్టర్ %--% జె కె మూర్తి, సహ నిర్మాత %--% భరత్ లక్ష్మీపతి, దర్శకుడు- మల్లి అంకం.



# హనుమంతును కలిసిన 'శ్రీ ఆంజనేయం' అంజి..

ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన టాలీవుడ్ రీసెంట్ బ్లాక్ బస్టర్ 'హనుమాన్'. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించింది. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమాలోని హనుమంతు (తేజ సజ్జా).. "శ్రీ ఆంజనేయం" లోని అంజిని కలుసుకున్నాడు. అవును టాలీవుడ్ హీరో నితిన్, తేజ సజ్జా తాజాగా ఓ రెస్టారెంట్‌లో కలుసుకున్నారు. వీరికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లెజెండరీ దర్శకుడు కృష్ణవంశీ తెరకెక్కించిన చిత్రం "శ్రీ ఆంజనేయం". 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ఇక ఈ సినిమాలో హనుమంతుడిగా ప్రముఖ నటుడు అర్జున్, హనుమాన్ భక్తుడు అంజిగా నితిన్ నటించారు. అయితే ఈ సినిమా అంతగా ఆడకపోయినా ఇందులోని గ్రాఫిక్స్ ఇప్పటికి ప్రేక్షకులు మర్చిపోవట్లే అంటే అంతలా ఇంపాక్ట్ చూపించింది ఈ చిత్రం.



# పూరీ 'డబుల్ ఇస్మార్ట్' వాయిదా.. కొత్త రిలీజ్ డేట్ అదేనా?

టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ రామ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' బ్లాక్ బస్టర్ మూవీ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇవ్వగా ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీపై ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాను మొదట మార్చి 08న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీ వాయిదా పడినట్లు తెలుస్తుంది. షూటింగ్ ఆలస్యం అవ్వడం అనుకున్న టైమ్‌కి పోస్ట్ ప్రోడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ సినిమాను జూన్ 14న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకు మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com